## కేంద్ర, రాష్ట్ర బృందాల అసెస్‌మెంట్‌కు సర్వ సన్నద్ధం కావాలి



16లో...

కరీంనగర్ ప్రభాత వార్త

బుధవారం 23, నవంబర్ 2022 | 16 పేజీలు

### అధ్యాత్మికత పరిఢవిల్లేలా

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు




**జనవరి 27 నుండి ఫిబ్రవరి 01 వరకు బ్రహోత్సవాలు**

**మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: కరీంనగర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని టవర్ సర్కిల్ ప్రధాన మార్కెట్ వెంకటేశ్వరస్వామి (శ్రీవారి) ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవాల షెడ్యూల్ వివరాలు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... అధ్యాత్మిక భావన ఉట్టిపడేలా బ్రహ్మోత్సవాలకు కరీంనగర్ సిద్ధమవబోతుందని అన్నారు. జనవరి 24 నుండి మూడు రోజుల పాటు అధ్యాయనోత్సవాలు, 27 తేది నుండి ఫిబ్రవరి 01 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు, 02న భారీ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2లో...




### కార్యదర్శులే

# కీలకం

- గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్‌లో సేవలు
- ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ పత్రాల జారీ
- అవకతవకలకు అడ్డుకట్ట
- ప్రజలకు పారదర్శకత సేవలకు పెద్దపీట
- దరఖాస్తుదారులకు తొలగనున్న ఇబ్బందులు

2 లో..

**కోనరావుపేట, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో ప్రజలకు పారదర్శకత సేవలందించేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. ప్రజల అవసరాల కోసం రోజుల తరబడి గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకోచ్చింది. పలు ప్రణాళికలు రూపొందించి, ఇదే విధానాన్ని అన్ని గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తోంది. అందులో భాగంగా పంచాయతీ కార్యదర్శుల చేతికి డిజిటల్ కీ అందిస్తోంది. దీంతో కార్యదర్శులకు పని భారం తగ్గడంతో పాటు దరఖాస్తుదారులకు సైతం ఇబ్బందులు తొలగనున్నది. గతంలో పలు రకాల ధ్రువీకరణ పత్రాల కోసం కార్యదర్శుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేంది. దరఖాస్తుదారుల కష్టాలను దూరం చేయాలనే ఉద్దేశ్యంతో కార్యదర్శులకే డిజిటల్ కీ బాధ్యతలను అప్పగించింది. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

### జూనియర్ చికోటీలుగా

# మారిన నేతలు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** రెండు రాష్ట్రాలను కదిలించిన క్యాసినో కేటుగాళ్ళు ఇప్పులు పల్లెల్లో బినామిలను పెట్టుకుని ఇళ్ళు, ఒళ్లు గుల్ల చేసేందుకు జూనియర్ చీకోటిగాళ్ళు చెలామణి అవుతున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొందరు నాయకులు ఇబ్రహీంపట్నం నుంచి గోవాకి ట్రిప్ అంటూ ఒక్కొక్కరి నుండి లక్ష రూ.లు వసూలు చేసి అక్కడ వీరికి కావాల్సిన అన్ని సదుపాయలు ఇస్తూ పోయింది. మొదలు వచ్చే వరకు సకల మర్యాదలు, రాజభోగాలు కల్పిస్తూ క్యాసినోలకి బానిసలుగా మార్చుతున్నారు.

2 లో..

**క్యాసినోలకు తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్న వైనం**

**ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం**

### పట్టుదల ఉంటే అభివృద్ధికి

# అంగవైకల్యం అడ్డురాదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పట్టుదల ఉంటే అభివృద్ధికి అంగ వైకల్యం అడ్డురాదని జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2 లో..

# గుండుబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

## 300లీటర్ల బెల్లంపాకంను ధ్వంసం, 10లీ సాధ్వీనం-సీఐ గురువయ్య

రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త

మండలంలోని బేగంపేట్ గ్రామా శివారులో గుండుబా స్థావారలపై మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 300లీటర్ల బెల్లంపాకం ధ్వంసం చేసి, 10లీటర్ల గుండుబాను సాధ్వీనం చేసుకున్నారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామా శివారులో గుండుబా స్థావరాలను నిర్వహింస్తున్నారని వచ్చిన సమాచారంతో పెద్దపల్లి జిల్లా సూపర్డెంట్



మహిపాల్ రెడ్డి, అసిస్టెంట్ సూపర్డెంట్ టుక్యా నాయక్‌ల ఆదేశాలతో మంథని ఎక్సైజ్ సీఐ జి.గురు వయ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా గ్రామ శివారులో 300లీటర్ల బెల్లం పాకంను ధ్వంసం చేసి అదే విధంగా 10లీటర్ల గుండుబాను (నాటుసారాయిని) సాధ్వీనం చేసు కోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ జి.గురవయ్య తెలి పారు. అదే విధంగా గ్రామం కు చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైన చట్టవ్యతి నిషేధితమైనవి ఉత్పత్తి చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేయడం జరుగు తుందని సీఐ హెచ్చా రించారు. ఈ దాడుల్లో జిల్లా డిటీఎఫ్ సీఐ వినోద్ రాథ్డ్, మంథని ఎక్సైజ్ ఎస్సై సాయి రాం, మంథని ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## విద్యతోనే విలువలు పెరుగుతాయి

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యతోనే విలువలు పెరుగుతాయని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు నాగుల సత్యంగౌడ్ అన్నారు. మంగళ వారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసియా అధ్వర్యంలో విద్యా ర్థులకు క్రమశిక్షణ, ఏకాగ్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి చేతిలోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, కవి రచయిత అధ్యాత్మిక గురువు మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగుల సత్యంగౌడ్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిగా ప్రయోజకుడిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, రోజారాణి, మాధవిలత, అర్చన, వీణరాణి, శ్రీలత, సంపత్‌కుమార్, సారయ్య, శ్రీవాణి, జమునరాణి, శోభారాణి, రాములు మల్లేషం, సదానందం, స్వర్ణలత, పద్మ, స్వామిరావు, సదానందం, శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు వ్యక్తి మృతి

హుజూరాబాద్, ప్రభాతవార్త :

సోమ వారం రాత్రి ఇప్పల నర్సింగాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందిన పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పిట్టల కుమార స్వామి, తాడూరి రాజు (38)లు తమ ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్‌కు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో పిట్టల కుమారస్వామి, తాడూరి రాజులకు తీవ్ర గాయాలు కాగా, హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. తాడూరి రాజు (38) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## భర్త వేధింపులు భరించలేక భార్య మృతి

### - కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:



భర్త వేధింపులు భరించలేక భార్య మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఎలాబాక గ్రామంలో జరిగింది. వివరాలు ప్రకారం.... వీణవంక మండలం ఎలాబాక గ్రామానికి చెందిన ఉందాటి మల్లయ్య కూతురు వెన్నలను రెండు నెలల క్రితం మానకొండూరు మండల కేంద్రానికి చెందిన కుర్ర రాజుకు వరకట్నంతో వివిధ లాంఛనాలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. రాజుతో పాటు అతని తల్లిదండ్రులు రెండు నెలలు నుండి సెల్‌ఫోన్‌లో వేధింపులకు గురి చేయగా జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు చల్లూరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు భర్త రాజుతో అత్త, మామ, మణికంఠలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ధాన్యం తూకంలో అవకతవకలంటూ రైతుల ధర్నా

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లోని ధాన్యం కొనుగోలులో అవకతవకలు చేస్తున్నారంటూ రైతులు కోరుట్ల-వేములవాడ రహదారిపై ధర్నా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40కిలో 6వందల గ్రాముల ధాన్యానికి బదులు 42నుండి 43కిలోల వరకు తూకం వేస్తున్న రైస్‌మిల నిర్వాహకుడు పడిగెల శ్రీనుపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ధాన్యం తూకం వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేపట్టడంతో తహశీల్దార్ రాజేశం, ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. రైతులు చేస్తున్న ధర్నాకు స్పందించిన అడిషనల్ కలెక్టర్ లత సీఈఓ బాబాను సస్పెన్షన్‌తో పాటూ ఏఓ నరేష్‌పై చర్యలు తీసుకోవాలని, సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది రాజేందర్‌పై కేసు నమోదు చేయాలని ఆర్డీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని జూపాక గ్రామ పంచాయితీ కార్యదర్శి తోట రాజు అన్నారు. మంగళవారం బాలల హక్కుల, చట్టాలపై ఆయన మాట్లాడుతూ... బాలలకు ఏదైనా అన్యాయం జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే సరిపోతుందని అన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని పిలుపునిచ్చారు. అక్రమ దత్తత చెల్లదని తెలిపారు. సమాజంలో మానవత్వ విలువలు లేకుండా స్వార్థం సమాజంలో పెరిగిందని పేర్కొన్నారు. బాలల పరిరక్షణ భాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. సమాజం చైతన్యమైతే బాల్య వివాహాలు జరిగే అస్కారం ఉండదని, మూఢ నమ్మకాలు లేని సమాజం కావాలన్నారు. పెద్ద పెద్ద నగరాల్లో పిల్లలను యాచక వృత్తిలోకి దించి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఆడపిల్లల అక్రమ రవాణా, ఇటుక బట్టిల్లో వెట్టిచాకారి చేయిస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణలో గ్రామ కమిటీలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తక్కలపల్లి మాధవరావు, గ్రామ పంచాయితీ పాలకవర్గం, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## షాపింగ్ కాంప్లెక్స్, ధ్యాన మందిరం ప్రారంభం

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 59లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ధ్యాన మందిరంను జగిత్యాల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డక జగిత్యాల జిల్లాగా చేసి రాయికల్ మున్సిపల్‌గా మార్చి అభివృద్ధికి కవిత, కేటీఆర్‌ల సహకారంతో రూ. 25కోట్లు మంజూరీ చేశారన్నారు. మండలంలో అన్ని ప్రముఖ దేవాలయాలకు నిధులు మంజూరు చేశామని ఆలయాలు, మసీదులు, షాదీకానా, చర్చ్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సీయం సహాయ నిధులు నిరుపేదలకు వరంగా మారాయని, అనారోగ్యంతో శస్త్ర చికిత్సలు చేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, వందకు పైగా గురుకులాలు, నియోజకవర్గంలో 20వేల ఎకరాల నుండి 63వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మెన్ గండ్ర రమాదేవి, ఆలయ చైర్మెన్ ఎనుగందుల సత్యనారాయణ, ఫాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, పట్టణ, మండలాధ్యక్షులు ఇంతియాజ్, కోల శ్రీనివాస్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెక్‌ముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్

రాయికల్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు చొప్పున విద్యార్థులకు మండల స్థాయి చెక్‌ముఖీ టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ టెస్ట్‌లో భూపతిపూర్ ఉన్నత పాఠశాల ప్రథమస్థానం, ఇటిక్యాల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కుందారపు సురేందర్, జమన్మంచి శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్‌లో చెక్ ముఖీ సైన్స్ టాలెంట్ టెస్ట్ ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు పోటీ పరీక్షల సన్నద్ధతకు, అవగాహన, సైన్స్ పట్ల గల భయాలను తొలగించి జిజ్ఞాన పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు వీరబత్తిని రాజగోపాల్, మండల ఇంచార్జీలు కల్వకోట్ల కార్తీక్, ఇంతియాజ్, పండిత పరిషత్తు జిల్లా కార్యదర్శి వేల్పుల స్వామియాదవ్, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వరశర్మ, వల్వోజు శ్రీనివాసచారి, శ్రీనివాస్, కృష్ణహరి, నరహరి, రమేష్, సీతారం తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను మూసివేయాలని నిర్వాహకులకు ఎక్సైజ్ అధికారుల హెచ్చరిక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, గ్రామంలోని మహిళలు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఏకగ్రీవ తీర్మానంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జమ్మికుంట ఎక్సైజ్ అక్బర్ హుస్సేన్‌తో సిబ్బంది గ్రామంలోని బెల్ట్ షాపు యాజమానులకు హెచ్చరికలు జారీ చేశారు.

# వికలాంగుల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**: ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంతో పాటూ వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించి వారికి ట్రైసైకిల్స్ అందజేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికలాంగులకు ట్రైసైకిల్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల బాగోగు కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, ఇప్పటికే వికలాంగులకు రూ. 3వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో పేద కుటుంబాల్లో ఆనందం నింపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటి పెద్దకొడుకులా మారిన కేసీఆర్ ఎన్నో పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో మరెన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మారే ందుకు కృషి చేస్తున్నారని, ప్రజలంతా కేసీఆర్‌కు అండగా నిలువాలన్నారు. అనంతరం 42 కళ్యాణలక్ష్మి చెక్కులు, 22సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వికలాంగులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రమణాచారి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ లింగాపూర్‌లో కానిస్టేబుల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రమణాచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారి వెంట పెగడపల్లి, గొల్లపెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ముస్కు నిశాంత్ రెడ్డి, బతికపల్లి, లింగాపూర్ సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఈరెల్లి శంకర్, ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, నాయకులు గంగాధర్ , సత్యనారయణ గౌడ్, తడగొండ రాజు, మద్దెల సుధీర్, చంద్రశేఖర్ గౌడ్, బొద్దు రమేష్, ఆడువ తిరుపతి తదితరులు ఉన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని విజయ ఆస్పత్రిలో రుద్రంగి గ్రామానికి చెందిన వనిత అనే మహిళ శస్త్ర చికిత్స చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఏ-పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా, స్పందించిన కోరుట్ల సేవాదళ్ సభ్యులు ఎండి.పారుఖ్ ఖాదర్ ఆటో స్టోర్ యాజమని రక్తదానం చేసి ఆదుకున్నారు. అలాగే పట్టణంలోని తిరుమల ఆస్పత్రిలో వీణ అనే మహిళకు సైతం ఓ-పాజిటివ్ రక్తం అవసరం కాగా యువకులు దమ్ము ప్రశాంత్, రత్నాకర్‌లు రక్తదానం చేసి ఆదుకున్నారు. కాగా రక్తదానం చేసిన ఇరువురు యువకులను కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు, టీఆర్ఎస్ యూత్ కార్యదర్శి పుప్పాల నాగరాజు, రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజు సోమ వారం సందర్భంగా ఆలయంలో రుద్రా భిషేకం, దీపోత్సవం కార్య క్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేప ట్టారు. శివసాయి భజన మండలి ఆధ్వ ర్యంలో ప్రత్యేక భజన కార్య క్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మ కర్తలు, అన్నం హరీష్, గాండ్లోజి రాజయ్య, సామల గంగనర్సు నర్సయ్య, అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, ఈఓ సుదర్శన్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## 108కలశాలతో అభిషేకాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయంలో 108కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమపూజలు చేపట్టారు. 108కలశాలను పుర వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక చివరి వారం కావడంతో మహిళలు దీపాలు వెలిగించారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కోరుట్ల యువకునికి మెడల్

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త




తెలంగాణ స్టేట్ లెవల్ యూత్ జూనియర్, సీనియర్ బాలురు, బాలికల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ సిద్దిపేట్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పోటీల్లో కోరుట్ల పట్టణానికి చెందిన దువ్వాక శివకుమార్ 96కేజీల కేటగిరిలో స్నాచ్ 86కేజీ, 102కేజీలో యూత్ గోల్డ్, జూనియర్ గోల్డ్, సీనియర్ గోల్డ్ సాధించినట్లు జిమ్ వ్యవస్థాపకుడు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమడ్ల చరణ్ తెలిపారు.

## సీడ్ ఆర్గనైజర్లు రైతులకు అగ్రిమెంట్ రాసివ్వకపోతే పీడీ ఆక్ట్ పెడతాం!

**- రూరల్ సీఐ జవ్వాజి సురేష్**

ఇల్లందకుంట, ప్రభాతవార్త.



ఇటీవల కాలంలో చాలా మంది రైతులు తమకు సీడ్ ఆర్గనైజర్లు డబ్బులు సరిగా చెల్లించట్లేదని ఇల్లందకుంట పోలీసుస్టేషన్‌లో అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మంగళవారం రూరల్ సీఐ జవ్వాజి సురేష్ మండలంలోని సీడ్ ఆర్గనైజర్లందరినీ పిలిపించి వారిని సమావేశ పరచి వారికి తగు సూచనలు చేశారు. సీడ్ పేరుతో కొందరు ఆర్గనైజర్లు తమను నిండా ముంచుతున్నారని రైతుల నుండి అనేక ఫిర్యాదులు రావడంతో రైతులు మోసపోకుండా ఉండాలంటే విత్తన కంపెనీ ద్వారా రైతులకు ఒక అగ్రిమెంట్ తప్పనిసరి అని, అగ్రిమెంట్ లేకుండా సీడ్ ఇవ్వద్దని, అగ్రిమెంట్ రాసివ్వని ఆర్గనైజర్లపై పీడీ ఆక్ట్ పెడతామని హెచ్చరించారు. అదేవిధంగా కంపెనీ నుండి ఆ సీడ్‌కు సంబంధించిన రేటు వివరాలను రైతులకు తెలియజేసి రైతు అకౌంట్‌లోకి నేరుగా డబ్బులు పడేలా చేయాలన్నారు. అంతేకాకుండా నారుపోసిన మొదలు పంట వచ్చేదాక ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తాలు పట్టిన తర్వాత కూడా క్వింటాల్‌కు 10 కిలోలు తరుగు పేరుతో దోచుకోవడం ఏంటని, సీడ్ పెట్టేటప్పుడు ఒకమాట పెట్టాక మరోమాట మాట్లాడుతున్నారని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారని తెలిపారు.గతంలో రైతులకు సీడ్ డబ్బులు ఇవ్వని ఆర్గనైజర్లపై కేసులు కుడా పెట్టామని ప్రస్తుతం కూడా కొన్ని ఫిర్యాదులు అందాయని, అమాయక రైతులు మోస పోకుండా ఆదుకునే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఒకవేళ సీడ్ ఆర్గనైజర్లు మాట వినకపోతే తప్పనిసరి పరిస్థితులలో వారిని బైండోవర్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సమస్యల సాధన కోసం కడదాక పోరాడుతాం

**- సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజా సమస్యల సాధన కోసం కడదాకా పోరాటం సాగిస్తానని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి యాదవ్ చేపట్టి అమరణ నిరాహార దీక్షను పోలీసులు అడ్డుకున్నారు. నూతన కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని విచ్ఛిన్నం చేశారు. అక్కడికి చేరుకున్న ఆందోళన కారులను అరెస్ట్ చేసి పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరుపతి యాదవ్‌ను అరెస్ట్ చేయడానికి పోలీసులు పెద్ద ఎత్తున ఆయన ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో తిరుపతి యాదవ్ మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్ళి, స్థానిక బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలతో కలిసి ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. సమస్యను పరిష్కరించేంత వరకు అంబేద్కర్ విగ్రహం వద్దనే అమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పోడు భూముల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.



పోడు భూముల లబ్ధి దారులను గుర్తించేందుకు మండల అధికారులు గ్రామ సభల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళ వారం రాణా పూర్ గ్రామంలో ఎంపిడిఓ లలిత అధ్యక్షతన అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 79 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో షబ్బీర్ పాషా, సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. బుధవారం కూడా గ్రామ సభ ప్రక్రియ కొనసాగుతుందని, 23న కన్నాల, 24న పుట్నూరు, 25న కుక్కలగుడూర్, 26న ఈసాలతక్కళ్లపల్లి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ లలిత తెలిపారు.

జగిత్యాల వార్త

# ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి

## మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:*



ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నర్సింగాపూర్ డంప్ యార్డ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ సందర్శించారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రతిరోజు జగిత్యాల పట్టణంలోని 48 వార్డులో నుండి దాదాపు 50 మెట్రిక్ టన్నుల చెత్త సేకరించి డంపియంగ్ యార్డుకు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు.చెత్త సేకరణకు వాహనాల సంఖ్య 17 నుండి 64 కు కూడా పెంచామని తెలిపారు.ప్రతిరోజు పట్టణంలో చెత్తను సేకరించి డంపియంగ్ యార్డులో పేరుకపోయిన చెత్త నల్లగుట్ట వద్ద దాదాపు 64,000 వెయ్యిల మెట్రిక్ టన్నుల చెత్త,నర్సింగాపూర్ డంపింగ్ యార్డు వద్ద 54,000 దాదాపు వెయ్యిల మెట్రిక్ టన్నుల చెత్త ఉంటుందని సేకరించడం జరుగుతుందని ప్రస్తుతానికి డంపింగ్‌యార్డుల యందు పేరుకపోయిన చెత్తను బయోమైనింగ్ చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశాయని,పనులు కొన సాగు తున్నాయని తెలిపారు. మహిళ సంఘం సభ్యులకు అవ గాహన కల్పించి తడిచెత్తని, ఎరువుగా మార్చేందుకు బల్దియా కార్యా లయం వాహనాలకు అంద జేసేందుకు వారిని ప్రోత్స హించాలని సూచిం చాలని, ఆదే శాలు జారీ చేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్, జగిత్యాల శాసనసభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రానున్న రోజులలో తడిచెత్తతో ఎరువు తయారుచేసి విక్రయిస్తామని తద్వారా మున్సిపల్‌కి ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాజేశ్వర్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్, రాము, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఎంఐఎస్ ఆపరేటర్ చందు పాల్గొన్నారు.

## సింగరేణి స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 2 వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ లెవల్ వాలీబాల్ పోటీలు మంగళవారం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో మంగళవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరై ఒలంపిక్ జెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అధునాత సౌకర్యాలతో ఫ్లడ్ లైట్స్ వెలుతురులో క్రీడలు నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని జిఎం ఎ.మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి జి. మోహన్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎంఐఇ మురళీ క్రిష్ణ, స్పోర్ట్స్ ఆనరబుల్ సెక్రటరీ వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు సుందర్ రాజు, జాన్ వెస్లీ, పర్స శ్రీనివాస్, అశోక్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బెక్కం రవి, కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ఈర్ల పూజిత ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్‌ఎఫ్‌కు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కాగా 8వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కాగా, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఈర్ల పూజిత తల్లి ఈర్ల సమ్మక్కకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్ అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి అంజయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కోట ఎల్లయ్య, ఉపాధ్యక్షులు ఇనుముల సురేష్, పీక శంకర్, ఎడవేన కమలాకర్, బోడ శ్రీను, ఇనుముల ప్రదీప్, చీకటి మల్లేష్ తదితరులున్నారు.

## గౌడ సంఘ భవన నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

*గొల్లపల్లి,ప్రభాతవార్త:*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న గౌడ సంఘ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అదనపు నిధుల ప్రొసిడింగ్‌ను మంగళ వారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కుల సంఘ సభ్యులకు అందించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారెడ్డి,గౌడ సంఘ అధ్యక్షులు ముద్దం లక్ష్మణ్‌గౌడ్, దశగౌడ్, నర్సయ్య, సూర్య, సురేష్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

*రామడుగు ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన 6,88,500 రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## తెరాస పార్టీ మండల అధ్యక్షుడిగా రామచంద్రం గౌడ్

*వెల్గటూర్,ప్రభాతవార్త:*



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తెరాస పార్టీ మండల అధ్యక్షుడిగా చల్లూరి రామచంద్రం గౌడ్ రెండోసారి నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి,మండలస్థాయి కమిటీల ద్వారా పార్టీ కార్యక లాపాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రతిపక్షాల కుట్రను తిప్పికొడుతూ,ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని మంత్రి కొప్పుల సూచించారు.నూతనంగా ఎన్నికైన రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని,నాయకులను కలుపుకొని పార్టీ కార్యకలాపాలు చేపడుతానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి రెండోసారి మండల అధ్యక్షుడిగా నియామకం చేసిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్,మండల నాయకులకు రామచంద్రం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్,నాయకులు బి.రామస్వామి,కొప్పుల సురేష్,పడిదాం వెంకటేష్, గాధం భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఫ్రూట్ డే వేడుకలు

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు ఫ్రూట్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పండ్లను ఆకృతిలో ఆలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హజరై మాట్లాడుతూ విద్యార్థులకు పండ్ల యొక్క ఆవశ్యకత వాటి నుండి పొందేపోషక విలువలు వాటిని తినడం ద్వారా ఆరోగ్యానికి జరిగే మేలు గురించి వివరించారు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ రమణాచారి

### చికిత్స పొందుతూ మృతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త:*



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ వేములవాడ వెంకట రమణ చారి(34) చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెంది నట్లు గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు. ఈనెల 17న సాయంత్రం 7.30 గంటల ప్రాంతంలో కాని స్టేబుల్ వెంకటరమణాచారి శ్రీరాములపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయంకాగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వారు వచ్చి జగిత్యాలలోని ఆసుపత్రికి తరలించగా,మెరుగైన వైద్యం నిమిత్తం,వైద్యులు సూచన మేరకు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.అయినా ఆరోగ్య పరిస్థితి విషమించి ఈనెల 21 రాత్రి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు.ఆయనకు భార్య శ్వేత కూతురు కుమారుడు ఉన్నారు.రమణాచారి గొల్లపల్లి పోలీస్ స్టేషన్లోని ఎస్సై,పోలీస్‌లకు ప్రజలకు దగ్గర కావడంతో దిగ్భ్రాంతికి గురాయ్యారు.మృతుడి భార్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి వివరించారు.

## రైతులు ఋణాలు సద్వినియోగం చేసుకోవాలి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

సహకార వ్యవసాయ ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కల్లెడ సంఘం ప్యాక్స్ చైర్మన్ అన్నమనేని సందీప్‌రావు తెలిపారు.మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కల్లెడ గ్రామంలో ప్యాక్స్ చైర్మన్ చేతుల మీదుగా రైతులకు రూ.20 లక్షలు దీర్ఘాకాలిక ఋణాలు మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్‌లు,సిఈఓ,సంఘ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# గొర్లు, మేకల కోసం ప్రత్యేక మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

## - మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

గొర్లు, మేకల కోసం ప్రత్యేక మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... గొర్ల కాపరుల కులవృత్తి అయిన గోర్లు, మేకలను



మేపుకుంటూ జీవనం సాగిస్తున్న గొర్ల కాపరుల కోసం జీవో 559 ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో ఐదు ఎకరాలు, గ్రామాల్లో 10 ఎకరాలు భూమి ఇవ్వాలని గతంలో ప్రభుత్వాలు తీర్మానం చేశాయని, భూ అక్రమణకు గురవుతున్న పశుసంవర్ధక శాఖ ఆస్తుల, భూముల పరిరక్షణకై ప్రభుత్వం చర్యలు తీసుకుని గొర్ల కాపరులను ఆదుకోవాలని కోరారు. అక్రమ అరెస్టులతో గొర్ల కాపర్ల హక్కులను ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపల సంఘం మండల అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, భోగి కుమార్ యాదవ్, నర్సింగ్, కిషోర్ యాదవ్, తిరుపతి యాదవ్, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవాలి-సర్పంచ్ పద్మ

రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆధార్ కార్డు అప్డేట్ క్యాంపును సర్పంచ్ గంట పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ఆధార్ కార్డు పొంది పది సంవత్సరాలు గడుస్తున్న ప్రతి ఒక్కరు ఆధార్కార్డును ఆప్డేట్ చేయించుకోవాలన్నారు. లేని యడల ప్రభుత్వ పథకాలు పొందే క్రమంలో అనేక సమస్యలు తల్తేతే అవకాశాలు ఉన్నాయని అమె అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామా ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయితీ కార్యక్రమంలో ఆధార్ కార్డు అప్డేట్ క్యాంపును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉత్తమ ఫోటో గ్రాఫర్గా అవార్డు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



హైదరాబాద్లో ఇటీవల జరిగిన ఫోటో ట్రేడ్ ఎక్స్ పో వెడ్డింగ్ ఫోటో గ్రఫీ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల్ ఫోటో, వీడియే గ్రాఫర్స్ అధ్యక్షుడు అల్లె రాజు ఉత్తమ వెడ్డింగ్ సినిమాటో గ్రాఫర్గా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మంత్రి శ్రీనివాస్గౌడ్ చేతులమీదుగా రాజు అవార్డును స్వీకరించారు. ఉత్తమ వెడ్డింగ్ సినిమాటోగ్రాఫర్ అవార్డు అందుకున్న రాజుకు పలువురు అభినందనలు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్ ఉపాధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, కోశాధికారి శైలేందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ఉపాధ్యక్షులు విజయ్, కోశాధికారి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక ఉసిరిక భోజనాలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



కార్తీక సోమవారాన్ని పురస్క రించుకొని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు అన ంతుల రాజు ఆధ్వర్యంలో యైటింక్ల యిన్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవా మంది రంలో కార్తీక ఉసిరిక భోజనాలను సోమవారం నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ పండితులు వేదాంత విజయరామ శర్మచే రుద్రాభిషేకం, దాత్రి నారాయణ పూజ, యమప్రీతి కోసం దీపదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్, సేవా అధ్యక్షురాలు సవిత మనోహార్ దంపతులు హాజరయ్యారు. అనంతరం సహ పంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెస్క్యూ పోటీ విజేతలను అభినందించిన జిఎం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



రాజస్థాన్ దరిబా మెటల్ మైన్స్లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీల్లో అన్ని విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజయ బాహుటా ఎగురవేసిన సింగరేణి జట్లను ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ అభినందించారు. మంగళవారం ఆర్జీ 2 రెస్క్యూ స్టేషన్లో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిఎం ఎ.మనోహార్ రెస్క్యూ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన సభ్యులను అభినందించారు. రక్షణ విభాగం కార్పొరేట్ జిఎం గురువయ్య సారథ్యంలో ఇంతటి ఘనత సాధించిన సింగరేణి టీం సభ్యులకు రక్షణ విభాగం ఆర్జీ రీజియన్ జిఎం ఎస్.సాంబయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వర్ రావు, రెస్క్యూ ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో పాల్గొన్న టీం సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకుంటారు

## -డిఎస్పి వంగ రవీంధర్రెడ్డి

మెట్పల్లి - ప్రభాతవార్త :




క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారాని డిఎస్పి వంగ రవీంధర్రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణం లోని వాసవి గార్డెన్స్లో నరేంద్ర డిగ్రీ కళాశాల స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. కాగా మొదటి సంవ త్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డిఎస్పి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారాని తెలిపారు. చదువుతోపాటు సంస్కారం కూడా విద్యార్థులకు ఉండాలని దాని వల్ల సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయన్నారు. ఇప్పుడున్న ఇంటర్నెట్, మొబైల్ సేవలను ఉజ్వల భవిష్యత్కు ఉపయోగించాలని, చెడు మార్గంలో వెళ్తే జీవితంలో ఏది సాధించలేరన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాన్స్లతో, నాటికలతో, కేరింతలతో సభాప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ పూజరి సుదర్శనం, డైరెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, మహజన్ నర్సింలు, రాజేశ్వర్గౌడ్, రాజ్కుమార్, శివకుమార్, కమలాకర్రావు, విజయకుమారి, ప్రిన్సిపాల్ కోలు రవి, వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడ్డం చుక్కారెడ్డికి ఘన సన్మానం

చొప్పదండిప్రబాతవార్త:

చొప్పదండి జువ్వాడి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్గా నియామకం అయిన గడ్డం చుక్కారెడ్డిని తన స్వంత గ్రామమైన రెవెల్లిలో సర్పంచ్ కొత్తూరి లింగమ్మ ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. మహిళా సంఘాలు,హమాలీ సంఘాలు, మహిళా డప్పు కళాకారుల గ్రామ



సిబ్బంది పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. రెవెల్లి గ్రామానికి చెందిన గడ్డం చుక్కారెడ్డికి మార్కెట్ కమిటి చైర్మెన్గా నియమించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావురంరంగారెడ్డి, మావురం పురుషోత్తం రెడ్డి, మావురం రమణారెడ్డి, చెగంటి రవీందర్, పల్లపు మహేష్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ గజ్జెల గణపతి, చైర్మెన్ కొత్తూరి రాజేందర్, నల్లాల లింగయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మెట్పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్పల్లి మైనార్టీ గురుకుల (బాలుర) కళాశాలలో ఉచిత విద్యాబోధన, ఉచిత వసతి సదుపాయాలతో అత్యుత్తమ ర్యాంక్లతో ముందంజలో ఉన్న కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ కనకం తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ కోర్సులకు సంబంధించిన ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో మైనార్టి కోటా బైపిసి ఇంగ్లీష్ మీడియంలో నాన్ మైనార్టీ, మైనార్టీ కోటలలో ఖాళీలు ఉన్నాయని ఇట్టి ఖాళీలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 27లోగా దరఖాస్తులను సమర్పించాలని మిగతా వివరాలకు సెల్: 7995057909, 9293711172లను సంప్రదించాలని కోరారు.

# దహన సంస్కారాలకు సిఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ఆర్థిక సాయం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వాల్గొండ గ్రామంలో నిరుపేద కుటుం బంకు చెందిన గుంటి బర్నబా అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం దుబాయ్ వెళ్లి అక్కడే గుండెపోటు వచ్చి మృతి చెందాడు. మృతి చెందిన నాలుగు నెలలకు మృతదేహం ఇంటికి రావడంతో తీవ్ర మనోవేదనకు గురైన అతని భార్య అప్పటి నుండి ఆరోగ్యం బాగోలేక హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజున గుంటి అమృత తుది శ్వాస విడిచింది. తల్లితండ్రి మృతితో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. అనాథలైన పిల్లలకు చేయూతగా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన చెన్నమనేనని శ్రీనివాసరావు ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని తక్షణమే వారి కుటుంబానికి దహన సంస్కరణాల నిమిత్తం కొంత మేరకు డబ్బులను తన ప్రతినిధుల ద్వారా ఆర్థిక సాయంను అందజేశారు. ఇదే మానవత దృక్పథంతో తగిన సాయంచేయాలని కోరారు.

# పేద ప్రజల పక్షాన పోరాడిన వీరుడు రాజబాబు-ఎంపిపి దేవక్క

రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త

మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన మాజీ దళ కమాండర్‌గా వ్యవహరించిన లింగన్నపేట్ రాజబాబు (సంపతన్న) పేద ప్రజల పక్షాన పోరాడిన వీరుడుని ఎంపిపి ఆరేళ్ళి దేవక్క మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రామయ్యపల్లి గ్రామంక చెందిన లింగన్నపేట్ రాజబాబు (సంపతన్న) గతంలో చదవుకునే చిన్న వయస్సులోనే మావోయిస్టు పార్టీకి ఆకర్షితుడై పార్టీలో చేరాడని, రాజబాబు పేద ప్రజల, అణగారిన వర్గాల ప్రజల కొరకు, వారి హక్కుల కొరకు గత దొలర



పాలనకు వ్యతిరేకంగా అనేక మావోయిస్టు పార్టీలో నాయకునిగా పోరాటాలు చేశారని అన్నారు. అనంతరం పోరు బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి సామన్య ప్రజలతో జీవిస్తున్నా ఆయన అకాల మరణం బాధకరమని ఎంపిపి ఆరేళ్ళి దేవక్క అన్నారు. అంతక ముందు పార్థీవ దేహంకు ఎంపిపి దేవక్కతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ఎమార్పీఎస్ నాయకులు మంథని సామల్, ఆరేళ్ళి కొమురయ్య, పలువురు పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చు.

## జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నరేందర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట వాల్‌పోస్టర్‌ను కరీంనగర్ నగరంలోని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు నగరంలోని జెనెక్స్ పాఠశాలలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సరస్వతి ఆలయ నిర్మాణం హర్షనియమని మన ప్రాంతంలో జ్ఞాన సరస్వతి ఆలయాలు లేవని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. డిసెంబర్ 6 నుండి 9 వరకు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ముందస్తూ వాధి నిరోధక టీకాలు

ప్రభాతవార్త,గంగాధర...



పశువు లకు చర్మవ్యాధులు రాకుండా ముందస్తూ వ్యాధినిరోధక టీకాలు సోమ వారం వేసినట్లు కురిక్యాల గ్రామ సర్పంచ్ మేచినేణి నవీన్‌రావు తెలిపారు. 192 పశువులకు ముందస్తూ టీకాలు వేశినట్లు పేర్కొన్నారు.. పశువైద్యులు శ్రీనివాస్ రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు చొరవ తీసుకొని నిర్లక్ష్యం చేయకుండా పశువులకు టీకాలు వేయించాలని సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పశువైద్యులు స్వామి పాల్గొన్నారు.

## సమాజ మార్పుకు జర్నలిస్టుల పాత్ర కీలకం జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :

సమాజంలో ప్రజల మార్పు అవినీతి, అక్రమాలు వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జడ్పీటిసి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల జర్నలిస్టులు పనిచేస్తారని, జర్నలిస్టుల సమస్యల కోసం ఈ నెల 27న హైదరాబాద్‌లో టిడబ్ల్యూ మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బిక్షపతి,సుదర్శన్,రాజశేఖర్,కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యాక్షుడు బోయిన వినోద్,మారం తిరుపతిరెడ్డి,పబ్బాల శంకరయ్య, ఇరుకుల్ల వీరేశం,నూక రాందాస్,గోపీలతో పాటు జర్నలిస్టు పాల్గొన్నారు.

## ఒపెన్ స్కూల్ ప్రవేశాలను ఈ నెల 30 వరకు పొడగింపు

చొప్పదండి ప్రభాతవార్త:



ఒపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రత్యేక డ్రైవ్ ఈనెల 30 వరకు పొడగించినట్లు ఎక్స్‌లెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్ తెలిపారు. చదువుమద్యలో ఆపివేసిన యువతి యువకులు మహిళలు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చొప్పదండి పట్టణం గ్రామీణ పరిసరాలలో చదువు మద్యలో ఆపివేసిన వారు చక్కగా చదువు కునేందుకు ప్రభుత్వం మరొక్క అవకాశం కల్పించిందని అన్నారు. ఎక్స్‌లెంట్ ఒపెన్ స్కూల్, ఒపెన్ పది ఒక సంవత్సరంలో ఇంటర్ సిఇసి, హెచ్ఇసి, ఎంఇసి తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఊర్దు మీడియంలు ఉన్నాయని తెలిపారు. ఒపెన్ స్కూల్ ద్వారా జారీ చేయబడిన సర్టిఫికెట్స్ అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటుగా చదువులకు రెగ్యులర్ సర్టిఫికెట్స్‌తో సమానమైన విలువ ఉంటుందని అన్నారు. ఎక్స్‌లెంట్ హైస్కూల్‌లో ప్రవేశం పొందేవారు పాఠశాల కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్, కో ఆర్డినేటర్ భక్తు విజయ్‌కుమార్ 9652608597, 984947288ను సంప్రదించాలని కోరారు.

## శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు కాల్వశ్రీ రాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయితీ, ఉషన్న పల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో 41 రోజులు నియమ నిష్ఠలతో అయ్యప్పస్వామి మాలలు వేసి ఒంటిపూట భిక్షలు చేసి కఠినమైన నియమాలను ఆచరించి 41 రోజులు నిండిన పిదప ఇరుముడులు కట్టుకొని సోమవారము అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. ఈ సందర్భంగా గురుస్వామి గోనె సంజీవులు మాట్లాడుతూ మాలలు వేసుకున్న స్వాములందరికీ అయ్యప్ప కరుణ, కటాక్షాలు ఉంటాయని వారు తెలిపారు. కలియుగ దైవమైన అయ్యప్ప స్వామి భక్తుల కోరికలు తీరుస్తాడని ఆయన తెలిపారు.

## జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మండల ప్రజా సమస్యల ప్రస్తావన

### జడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన మంగళవారం రోజున కరీంనగర్‌లో జరుగగా చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్ (ఆర్థిక, ప్లానింగ్ కమిటీ సభ్యులు) మండలంలోని పలు ప్రజా సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్న ఇట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొత్తపల్లి, చిగురుమామిడి, హుస్నాబాద్ వరకు రోడ్డు గుంతల మైయమైందని, చిగురుమామిడి ఎల్లమ్మ ఆలయ సమీపంలోని ఒర్రె వరద తాకిడికి రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారిందదని, గత సంవత్సర కాలంగా ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళినా పరిష్కారం కావడం లేదని, చిన్న ముల్కనూర్ గ్రామం మద్యలో ఉన్న ఊర చెరువు లింక్ కాలువ లైనింగ్ లేకపోవడం వలన మురికి, చెత్త



పేరుకు పోయి దుర్వాసనతో బాటు దోమలకు నిలయమై చిన్న పిల్లలకు, వృధ్దులకు తరుచు జ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పామాయిల్ తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించి, క్షేత్ర పర్యటనలు నిర్వహించాలని జడ్పీటీసీ కోరారు. వ్యవసాయ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు, ఇరిగేషన్ ఈఈలు పై సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు విలేకరులతో జడ్పీటీసీ గీకురు రవీందర్ తెలిపారు.




## జర్నలిస్టులను దూషించడం తగదు

రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త

జర్నలిస్టులను దుద్దిళ్ల శ్రీనుబాబు ఫోన్‌లో దూషించడం తగదని రామగిరి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాశం ఓదేలు యాదవ్, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు ధర్మల రాజసంపత్‌లు ప్రకటనలో ఖండించారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పక్రటనలో మంథని కాంగ్రేస్ నాయకుడు శ్రీనుబాబు నిరంతరంగా ప్రజలకు ప్రభుత్వానికి, నాయకులకు పాలకులకు, ప్రజల మధ్య వారధిల ఉంటూ ప్రజల సమస్యల కొరకు పని చేసే జర్నలిస్టులను దూషించడం తగదని వారు ఖండించారు. నాయకులు ఈ విధంగా ప్రవర్తించడం బాధాకరమని రాబోయ్యే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాశం ఓదేలు యాదవ్, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు ధర్మల రాజసంపత్‌లు పేర్కొన్నారు.

## సీఎంపిఎఫ్, సిపిఆర్ ఎంఎస్‌లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త



సింగరేణి పెన్సన్ దారులు జీవన్ ప్రమాణ్ (లైఫ్ సర్టిఫికెట్) నవంబర్ 30లోపు అందజేయాలని ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎ ఏరియాల్లోని కార్పొరేట్ సేవలను 2793 మంది రిటైర్డు కార్మికులు పొందుతున్నారని, ఇప్పట్టి వరకు 1202మంది జీవన్ ప్రమాణ్ (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించారని, మిగిలి 1591మంది పెన్సన్ దారులు రిటైర్డ్ కార్మికులు, సిపిఆర్ఎంఎస్ఎన్ మెడికల్ కార్డులు కలిగిన వారు సీఎంపిఎఫ్, సిపిఆర్ఎంఎస్‌లైఫ్ సర్టిఫికెట్ ఈ నెల 30లోపు ఆర్జీ3 జీయం కార్యలయంలో అందజేయాలని ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ ప్రకటనలో కోరారు.

## ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి ఆనంద్

మానకొండూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఖాదర్ గూడెం గ్రామ మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు సాయవేణి సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, వోరగంటి యువసేన నాయకులు, పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి

**- మంత్రి కొప్పుల ఈశ్వర్ - 16లక్షలతో నిర్మించనున్న నూతన పాఠశాల భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన**

**- 2.03కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మంగళవారం ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పర్యటించారు. సాయన్న పేట గ్రామంలో 16లక్షలతో నిర్మించే నూతన పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చశ్రారు. బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో దాదాపు కోటి 63లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సంఘ భవనాల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం బొట్లవనపర్తి గ్రామంలో మంత్రి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పసొందిన 52 మంది లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లను పంపిణీ చేసి అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 40లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేశామని, సిఎం కెసిఆర్ ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్ధ్యం పెంపొందించామని, గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాల పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** పల్లె దవాఖాన వైద్యాధికారులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో పల్లె దవాఖానలకు సంబంధించిన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ... పల్లె దవాఖానాల వైద్యాధికారులందరూ విధిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కోరారు. పల్లెలోని ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు సరియైన వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని దానికి సంబంధించిన రిపోర్టులను పంపించాలని ఆయన తెలిపారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిక్ పేషంట్లకు సరైన చికిత్సను అందించాలని కోరారు. టిబి పేషంట్లను సకాలంలో గుర్తించి వారికి చికిత్స అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సాజిద్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ లోపంతో బాలింతలు మృతి

**- మాతా శిశు ఆసుపత్రి-ఏరియా ఆసుపత్రుల మధ్య లోపించిన సమన్వయం**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో ఏం జరుగుంతుందో తెలియడం లేదు**

**- ఆదివాసీ బాలింత మృతితో వైద్య సిబ్బందిపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలని అనేక మార్లు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రుల మధ్య సమన్వయ లోపంతో బాలింతలు మృతి చెందుతున్న సంఘటనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాయికల్ మండలం జగన్నాథ్ పూర్‌కు చెందిన ఆవుల మల్లేశ్వరి అనే బాలింత మాతాశిశు ఆసుపత్రి–ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల మధ్య సమన్వయం కొరకడడంతోనే మృతి చెందిదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వైద్య సిబ్బందిపై ఆగ్రహాం వ్యక్తం చేశారు.ఆదివాసీ బాలింత మృతిపట్ల ఎమ్మెల్సీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మంగళవారం జగిత్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లిన జీవన్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు.ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన జీవన్‌రెడ్డి సిబ్బంది వ్యవహరించిన తీరు,ఆదివాసీ బాలింత మృతిపై వివరాలు తెలుసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు.జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు రోజు,రోజుకు దిగజారుతున్నాయని జీవన్‌రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యులు,సిబ్బంది రోగులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో అన్నిరకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని వైద్యులకు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ లేకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.మాతా శిశు ఆసుపత్రికి వైద్యులను పిలిపించి సేవలు అందించే అవకాశం ఉన్నప్పటికీ ఏరియా ఆసుపత్రికి పంపిస్తుండడంతో బాలింతలు ఇన్ఫెక్షన్ బారిన పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.జగిత్యాల పట్టణానికి చెందిన సమీరాకు ఆపరేషన్ చేయాలని సర్జన్ చెబుతుండగా,గతంలో పుండు వద్ద ఇన్ఫెక్షన్ తగ్గటానికి మరికొన్ని రోజులు ఆగాలంటూ గైనకాలజిస్ట్ చెబుతుండటంతో వైద్యుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రసవాలు పెంపొందించెందుకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ఒత్తిడి చేసి గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పుతున్నా ఆ మేరకే ఆస్పత్రిలో వైద్యసేవలు అందించడంలో సమన్వయం కరువైందనీ వైద్యసిబ్బంది తీరుపై జీవన్‌రెడ్డి మండిపడ్డారు.ఎండి.ఫిజిషియన్ ఆసుపత్రిలో



అందుబాటులో లేకపోవడంతో జగన్నాథ్ పూర్‌కు చెందిన మల్లేశ్వరిని ఏరియా ఆసుపత్రికి తరలించడంతో ఇన్ఫెక్షన్‌తో మృతి చెందిందని దీనికి ఎవరూ బాధ్యత వహిస్తారని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.కనీసం ఎక్స్ రే,వెంటిలేటర్ కూడా అందుబాటులో లేకపోవడంతో బాలింతలను ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారని,రెండు ఆసుపత్రుల నిర్వహణ,సమన్వయ లోపంతో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందని ఎమ్మెల్సీ ఆంధోళన వ్యక్తం చేశారు.ప్రసవం కోసం మాతా శిశు ఆసుపత్రిలో చేరిన రాయికల్ మండలం రామోజీ పేటకు చెందిన రచన పరిస్థితి విషమించగా,గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా ఆమె రికవర్ అయిందని తెలిపారు.ప్రసవం కోసం మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవం తర్వాత ముగ్గురు బాలింతలు మృతి చెందడంతో మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల మండలం అంబారిపేటకు చెందిన రజిత,జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన కోంద్ర రమ్య,రాయికల్ మండలం జగన్నాథపూర్‌కు చెందిన ఆవుల మల్లేశ్వరిలు అనే బాలింతలు మృతి చెందడం వైద్యుల మధ్య సమన్వయం కొరపడిన పరిస్థితికి అద్దం పడుతోందని,ఆసుపత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల ఏర్పాటుతో వైద్యసేవలు మెరుగవ్వాల్సి ఉండగా, గతంలో కన్నా దిగజారుతున్నాయని, ఆరోపిస్తూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందని జీవన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాతాశిశు ఆసుపత్రికి మాతా శిశు ఆసుపత్రిలో 24 గంటలు స్త్రీవైద్య నిపుణురాలు అందుబాటులో ఉండాలని సూచించారు.ఒకసారి ఆసుపత్రిలో చేరిన గర్భిణులకు,ప్రసవం అనంతరం ఎటువంటి సమస్యలు తలెత్తినా అక్కడే సేవలు అందించి,బాలింతలు,పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా వైద్యులు సేవలందించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్,కాంగ్రెస్ నాయకులున్నారు.

# సబ్‌స్టేషన్ నిర్మాణంను తర్వగతిన పూర్తి చేస్తాం : డిఈ రాంచందర్



**రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త:** మండలంలోని రత్నాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న 11కెవి లైన్ సబ్‌స్టేషన్‌ను తర్వగతిన పూర్తి చేస్తామని కన్స్ట్రక్షన్ డిఈ జూలపల్లి రాంచందర్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ రైతు వేధిక వద్ద 11కెవి లైన్ సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతుంది. కాగా ఈ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతనం సబ్‌స్టేషన్ నిర్మాణంకు ఇటీవలే సింగరేణి సంస్థ రూ.4.94కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. కాగా పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. కాగా బేగంపేట్‌లో సబ్‌స్టేషన్‌తో లింకు లేకుండా ఈ నూతన సబ్‌స్టేషన్ ద్వారా రత్నాపూర్, పన్నూర్, జేఎన్‌టీయూ కళాశాలకు విద్యుత్‌ను అందించడంలో కృషి చేస్తున్నామని, ఈ నిర్మాణంలో భాగంగా ఇప్పట్టికే ప్రత్యేక ఫీడర్లను వేస్తున్నామని అన్నారు. తర్వగతిని నిర్మాణం పనులను పూర్తి చేసి విద్యుత్‌ను అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వేంట స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ, రామగిరి విధ్యుత్ ఏఈలు కామని కిషోర్, బి.రాజు, లైన్‌మెన్ పల్లె సదానందం, కాంట్రాక్టర్ కోలేటి మోహన్, తదితరులు కృష్ణమూర్తి, కుమార్, శ్రీకాంత్, రవి తదితర నాయకులున్నారు.

# 108,102 వాహనాలను తనిఖీ చేసిన జివికె అధికారులు

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలానికి చెందిన ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రానికి సంబంధించిన 108,102 వాహనాలను జివికె ప్రోగ్రాం మేనేజర్ సలీం, ఎమర్జెన్సీ మెడికల్ మేనెజ్‌మెంట్ ఎగ్జిక్యూటవ్ రాజ్‌కుమార్‌లు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణిలు, పాటు కాటు వంటి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్స్‌ను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అంబులెన్స్‌లోని కాల పరిమితి చెందిన మందుల వివరాలను, వివిధ పరికరాలను పరిశీలించి అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, ప్రజలు 108,102 అంబులెన్స్ మెరుగైన సేవలను అందరు ఉపయోగించుకోవాలని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి సంపత్‌రెడ్డి, పైలేట్ రమేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

**- వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్**

**వేములవాడ, ప్రభాతవార్త :** రైస్ మిల్లర్లు త్వరితగతిన ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం బోయినపల్లి రైస్ మిల్ సహా బోయినపల్లి, కొదురుపాక, స్థంభంపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తనిఖీ చేశారు. రైస్‌మిల్‌లో డౌన్ లోడింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులు ధాన్యం కొనుగోలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు త్వరితగతిన డౌన్ లోడింగ్ కు సహకరించాలని కోరారు. ధాన్యం డౌన్ లోడింగ్‌ను ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యం చేస్తే రైస్ మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను తరుగు, తాలు పేరుతో ధాన్యం కోతలు విధించవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులు తాలు, గింజలు, పొల్లు లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తేమ తప్పనిసరి 17 శాతం లోపే ఉంటే రైతుల నుంచి మొత్తం ధాన్యం సేకరిస్తామని రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తేవాలని కోరారు.



# కిటకిటలాడిన వేణుగోపాల స్వామి ఆలయం

- సామూహిక హోమం నిర్వహించి అర్చకులు కంజర్ల సాగరాచార్యులు

**రామగిరి, నవంబర్22, ప్రభాతవార్త:** మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల పురాతన ఆలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. కాగా వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకం పాటు సామూహిక హోమంలను అర్చకులు కంజర్ల సాగరాచార్యులు నిర్వహిచారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల పురాతన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గత కార్తీకమాసంను పురస్కరించుకొని గత 26నుంచి ప్రతి రోజు అష్టాక్షరీ సహిత గాయత్రి హోమం, లోకకళ్యాణార్థం, గ్రామ ప్రజల సౌఖ్యం పడిపంటల అభివృద్ధికై, గ్రామ ప్రజల దోషాల నివారణకు, ప్రజల కష్టాల తొలగింపుకు అర్చకుల కంజర్ల సాగరాచార్యులు నిర్వహిచడం జరుగుతుందని తెలిసిన విషయమే, కాగా కార్తీకమాసం మంగళవారం చివరి రోజు కావడంతో ముగింపులో భాగంగా విశేష హోమంను నిర్వహించడంకు ఆలయ కంజర్ల సాగరాచార్యులు ఏర్పాట్లు చేయగా మంగళవారం ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకుని శివునికి అభిషేకం, అర్చనలు ప్రత్యేక పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అదే వచ్చిన విధంగా భక్తుల సౌకార్యార్థం నాలుగు హోమ గుండాలతో సామూహిక హోమం, నవగ్రహ హోమం, పహాపూర్ణాహుతి, పంచాక్షరి ఉచ్చరణలతో విశేషహోమంను



అర్చనలను కంజర్ల సాగరాచార్యులు నిర్వహించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణరెడ్డి, మాజీ ఎంపిటీసీ కొలిపాక లక్ష్మిలు, గ్రామా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రమణరెడ్డి, దొడ్ల శ్రీరాంములు, వీరవేని శ్రీనివాస్, నల్ల రాజకుమారి, కొలిపాక శంకర్, అనవేన బాపు, అనవేన మొగిళి, కొమురవెళ్ళి రమేష్, చెల్పూరి రాములు, దోనేటి శంకరయ్య, పడాల వేణు, బొనగాని హరిష్, ఉయ్యాల చంద్రశేఖర్, తదితరులు వివిధ కార్యక్రమాల్లో ఉన్నారు.

## విద్యార్థులు నూతన సాంకేతికతనుగుణంగా విద్యాభ్యాసన చేయాలి

- ఇష్టమైన రంగాన్నెంచుకొని కష్టపడి ముందుకెళ్లాలి
- విద్యార్థి దశ ఉన్నతమైనది,సరైన మార్గంలో నడవాలి
- కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ రిటైర్డ్ - ప్రిన్సిపల్ డా.విజయలక్ష్మి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు నూతన సాంకేతికతనుగుణంగా విద్యాభ్యాసన చేసి ఉన్నత శిఖరాల అధిరోహించాలని కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డా.విజయలక్ష్మి పేర్కొన్నారు. యన్‌యస్‌వి మహిళా డిగ్రీ,పిజీ కళాశాల స్వాగతోత్సవ సంబరాలు స్థానిక రెడ్డి ఫంక్షన్‌హాల్‌లోయన్‌యస్‌వి ఉమెన్స్ డిగ్రీ కళాశాల సెకండ్ ఈయర్,థర్డ్ ఈయర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సాధ్య-2022 పేరుతో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డా.విజయలక్ష్మి విచ్చేసారు.విద్యార్థులు నృత్యాలతో పాటలతో, చారిత్రాత్మక సన్నివేశాలని మోనో ఆక్ట్‌తో ప్రదర్శించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి స్త్రీకి ఒక నిర్దిష్టమైన పరిధి ఉంటుందని,ఆ పరిధికి సంబంధించన చట్టాలని వాటి ప్రత్యేకతలని వివరంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు నూతన సాంకేతిక రంగానికి అనుగుణంగా సాధన చేయాలని, స్త్రీ సాధికారత ఆత్మవిశ్వాసంతో సాధ్యం చెయ్యాలని తెలిపారు. అప్పుడే నిజమైన సంతృప్తి కరమైన జీవితం ఉంటుంది అని అన్నారు. యన్‌యస్‌వి విద్యాసంస్థల అధినేత యదా రామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రత్యేకతని చాటుతున్నారని ఇంకా ఈ ప్రపంచం స్త్రీ సాధికారత దిశగా ముందుకు వెళ్లాలని దానికి మన మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రతి విద్యార్థి కూడా అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ చక్కని ప్రణాళికతో కష్టపడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని తెలిపారు.యన్‌యస్‌వి అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యవ్యవస్థలో మార్పులను గమనిస్తూ కొత్తగా వచ్చిన వాటిని సాధన చేస్తూ ప్రస్తుత కార్పొరేట్ వ్యవస్థకి దీటుగా మనల్ని మనం తీర్చి దిద్దుకోవాలని ఇంకా మనలోని సామర్థ్యాలని రోజు రోజుకి పెంచుకోవాలని అది నిత్యసాధన ద్వారానే సాధ్యమని తద్వారా జీవితంలో ఉన్నతమైన శిఖరాలని చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యన్‌యస్‌వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీగోపు మునిందర్‌రెడ్డి,యన్‌యస్‌వి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ చిటికెల శ్రీనివాస్ రెడ్డి,ఏఓ,శ్రీ శంకరయ్య,అధ్యాపక బృందం పాల్గొన్నారు.








## ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో ఘనంగా ఫ్రూట్స్‌డే, గ్రీన్‌డే, రెయిన్‌బోడే

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాలని,వాటి ప్రభావాల గురించి కూడా తెలుసుకోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్‌రెడ్డి స్థానిక శివవీధిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి పలు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగులు జీవితంలో ఆనందాన్ని సమకూరుస్తుందని వాటి యొక్క ఆవశ్యకతను తెలుపుకోవడం ద్వారా విభిన్న వస్తువులను తయారు చేయవచ్చని,వ్యక్తిత్వాలను కూడా తెలసుకోవచ్చని చెప్పారు.నిత్యం సమాజంలో రంగుల ద్వారా ఎన్నో రకాల విషయాలను తెలసుకుంటున్నామని ఈ విషయాలను గుర్తుకు ఉంచుకునేలా రంగులను ఉపయోగిస్తామని చెప్పారు.రంగుల ద్వారా ఆనందాన్ని,మతసామరస్యాన్ని చాటి చెప్పవచ్చని వారు తెలుపుతూ విభిన్న రంగుల ద్వారా విభిన్న సంస్కృతులను నాంది వేయవచ్చని చెప్పారు.ఎన్నికైన వారిని తోటి వారు ఘనంగా అభినందించారు.సుమారు వందమంది విద్యార్థులు పచ్చని రంగు దోస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం కల్పించారు.తరగతి గదులు వివిధ పచ్చని రంగులు వస్తువులతో అట్టహాసంగా అలంకరించారు.విద్యార్థులు పాడిన గ్రీన్‌డే రైమ్స్ అత్యంత ఆకర్షణంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** కరీంగనర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి జూనియర్ బాక్సింగ్ పోటీలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పార్థు, నితిన్, శ్రావణ్, సంతోష్, శివకేశవ్, ఆదిత్యలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 25న హైదరాబాద్ శెకపేటలోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ మాటేటి సంజీవ్‌కృష్ణప్రియ, ఉపాధ్యాయులు ఆంటోని, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, ఇక్బాల్, ప్రవీణ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో జ్యోతి హైస్కూల్

- ఐఐటీ విద్యార్థుల ప్రతిభ




**జగిత్యాల,ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో కరాటే పోటీల్లో జ్యోతిహై స్కూల్ ఐఐటీ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో గత మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలలో జ్యోతి ఐఐటీ విద్యార్థులు వి.హర్ష గౌతమ్ కోటా విభాగంలో బంగారు పథకం సాధించగా,బాలికల కోటాలో విభాగంలో జ్యోతి హైస్కూల్ విద్యార్థినిలు డి.జాగృతి,డి.హిమబింధు కాంస్య పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు తెలిపారు.జాతీయస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మంగళవారం రోజు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ హరిచరణ్ రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, కరాటే మాస్టర్ ఎం.శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలకు అదనపు గదుల నిర్మాణం కోసం

## ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎమ్మెల్సీ

**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరీ చేయాలని మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు.సారంగాపూర్ జూనియర్ కళాశాలలో 210 విద్యార్థులు ఉన్నారని,ప్రస్తుతం తరగతి గదుల్లో విద్యార్థులు ఇబ్బందికరంగా కూర్చుంటున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న భవనం మీద అదనంగా మరో 6 గదులు నిర్మించడానికి అవకాశం ఉందని,ఇందుకు రూ.30 లక్షలు మంజూరీ చేయాలని లేఖలో కోరారు.

## దుకాణాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్ గంగాధర్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించుటలో భాగంగా, మంగళవారం జగిత్యాల పట్టణంలో కమర్షియల్ షాప్‌ల యందు ఆకస్మికంగా తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్.ఇట్టి తనిఖీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులు స్వాధీనం చేసుకొని దుకాణాదారులకు రూ. 20,000/- జరిమానా విధించి,ఇకముందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకూడదని, ఒకవేళ అమ్మిన యెడల మీయొక్క షాప్ ట్రేడ్ లైసెన్సును రద్దు పరిచి చట్టరిత్యా తగు చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడం జరిగింది. ప్రజలు ప్లాస్టిక్ వాడకమును నిషేధించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగ్,బట్ట సంచులు వినియోగించి జగిత్యాల పట్టణమును ప్లాస్టిక్ రహిత పట్టణముగా చేయుటకు సహకరించుటకు కోరినారు. ఇట్టి ప్లాస్టిక్ యందు ఇంచార్జి సానిటరీ ఇన్స్పెకర్లు బాలె అశోక్, రాము, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,జవాన్లు నక్క రమేష్,బాబు, బాలే నారాయణ, రమేష్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి జిలా ్ల పరిషత్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. చందుర్తి మండలంలోని 11 హైస్కూల్ నుండి 33 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి టాపర్స్‌గా జడ్పీహెచ్ఎస్ నర్సింగాపూర్ ప్రథమ స్థానాన్ని పొందింది. ఈ పాఠశాల తరపున పాల్గొన్న విద్యార్థులు ఇ.హారిక 10వ తరగతి, ఎం.సాత్విక,9వ, ఎన్.అనిషిత్ కుమార్ 8వ, ఈ నెల నవంబర్ 27న జిల్లా స్థాయి జరుగు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో రవీందర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి, సైన్స్ పట్ల అభిరుచిని, మూఢనమ్మకాల పైన అవగాహన కల్పిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని కల్పిస్తూ జన విజ్ఞాన వేదిక కృషిచేయడం అభినందనీయం అన్నారు. పశువైద్యాధికారి నితిన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని సైంటిస్టులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎదగాలన్నారు. అదేవిధంగా సామాజిక స్పృహను కలిగి ఉండాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక దాదాపు 30 సంవత్సరాలుగా జనాన్ని చైతన్యవంతం చేస్తూ పర్యావరణ పరిరక్షణ కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో కూడా సైన్ ్స పట్ల ఆసక్తిని శాస్త్రీయ దృక్పథాన్ని కల్పిస్తూ, మూఢనమ్మకాలను నిర్మూలనకు కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థి స్థాయి నుండే సైంటిఫిక్ టెంపర్ కల్పించడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో డిసెంబర్ తేదీ 9, 10, 11 వరకు మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, సైన్స్‌కు సంబంధించిన అనేక విషయాల పట్ల ప్రొజెక్టర్ ద్వారా ప్రొఫెసర్లు వివరిస్తారు కాబట్టి ఇటువంటి అవకాశ్యాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి విక్కుర్తి లక్ష్మీనారాయణ, జడ్పీహెచ్ఎస్ చందుర్తి ఇంచార్జి హెచ్ఎం మల్లయ ్య, హెచ్ఎం శ్రీనివాస్, భూపతి, అంజయ్య, శ్రీనివాస్



## జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులు

సిరిసిల్ల, ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక సిరిసిల్ల మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల ఇంచార్జి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 32 సంవత్సరాల నుండి సమాజంలో శాస్త్ర ప్రచారం కోసం కృషిచేయడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు సైన్స్ పట్ల చక్కటి అవగాహన ఉంటే మూఢనమ్మకాల బారినపడి మోసపోకుండా మూఢనమ్మకాల రహిత సమాజ నిర్మాణం కోసం చైతన్యవంతులై ఈ జిల్లాన్ని రాష్ట్రాన్ని దేశాన్ని చైతన్యవంత దేశంగా తయారు చేయడం సాధ్యమవుతుందన్నారు. కాబట్టి భవిష్యత్తులో సైన్స్‌ను ఆచరిస్తూ అధ్యయనం చేస్తూ ఆచరిస్తూ నిజ జీవితంలో మూఢనమ్మకాలకి చోటు లేకుండా నూతన సమాజ నిర్మాణం చేయడం విద్యార్థులపైనే ఈ దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు జిల్లా గౌరవ అధ్యక్షులు మార్వాడి గంగరాజు, మండల ఇంచార్జి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, పాముల దేవయ్యగౌడ్, డాక్టర్ మోత్కుల నారాగౌడ్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకి స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి ఎంపికైన విద్యార్థులను జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు అభినందించారు. జిల్లా స్థాయికి కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల శివనగర్ నుండి ఎ.హాన్సిక(10వ తరగతి), వి.లోకేశ్వర్(9వతరగతి), ఎ.మౌనిక(8వతరగతి), తెలుగు మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రంపేట విద్యార్థులు టి.మెహర్ సాయి(10వ), టి.జయ(9వ), ఎస్.సోని(8వ), ప్రైవేటు పాఠశాలలో శ్రీచైతన్య హైస్కూల్ విద్యానగర్ విద్యార్థులు సాయిస్(10వ), అన్విత్ పటేల్(9వ), వీణ వాగ్మయి(8వ) విద్యార్థులు ఎంపికయ్యారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు స్టేషన్‌కు తరలింపు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లుగా రెవెన్యూ అధికారులు తెలిపారు. పోలీసు, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రోజుల తరబడి గస్తీ నిర్వహిస్తూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను, వాహనాలను పలుమార్లు పట్టుకొని కేసులు నమోదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. రాత్రి పది దాటిందంటే చాలు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా మొదలవుతుంది. ఈ మధ్యకాలంలో అయితే తెల్లవారాక కూడా అక్రమ ఇసుక రవాణాదారులు యథేచ్ఛగా ఇసుకను ట్రాక్టర్లతో జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారంటే వారు ఎంత హద్దుమీరుతున్నారో అర్థం చేసుకోవచ్చు. అదీకాకుండా మైనర్లు ట్రాక్టర్లను తోలడం, మద్యం తాగి అతివేగంగా నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా రావడం అలా వెళ్లడంతో వారికి పరిపాటిగా మారింది. చూడాలి మరి ఇంతటితోనైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడుతుందో లేదో ఇలా చలానా కట్టడం అలా రోడ్డెక్కడంతో ఇసుకాసురులకు భయం లేకుండా పోయిందని ప్రజలు భావిస్తున్నారు. పట్టుబడినప్పుడు కట్టిన చలాన్లు ఒకటి, రెండు రోజుల్లో సంపాదిస్తామని వారు ఎంతో ధీమాను వ్యక్తం చేస్తూ ముచ్చట్లు పెట్టడం కొసమెరుపు.



## చైతన్య కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఏదైనా ఒక మంచి లక్ష్యాన్ని విద్యార్థి దశ నుండే ఏర్పరుచుకొని అట్టి లక్ష్య సాధన కోసం నిరంతరం కృషిచేయాలని పేర్కొన్నారు. అలాగే డిగ్రీ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించారు. అంతకు ముందు విద్యార్థులు వివిధ వేషధారణలతో స్టేజీపై ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట అత్తె శ్రీనివాస్, ప్రిన్సిపాల్ లింగమూర్తి, డైరెక్టర్లు హనుమయ్య, అంజిబాబు, అధ్యాపకులు మహేష్, ఒజ్జల రమేష్, వెయ్య భాస్కర్, బాలరాజు, పాల్గొన్నారు.



## పోడు రైతుల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేయకపోవడం సరికాదు

**... రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి**

**... సర్వసభ్య సమావేశంలో జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి**

జైనూర్,ప్రభాతవార్త : పోడు రైతుల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేకపోవడం విడ్డూరమని, విధుల పట్ల నిర్లక్ష్యాన్ని సహించబోమని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కుమ్ర తిరుమల అధ్యక్షతన ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా జడ్పి చైర్‌పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ జంగాం గ్రామ పంచాయతీలోని చాలా గ్రామాల రైతులు పోడు దరఖాస్తులు పంచాయతీ కార్యదర్శి తన వద్దనే ఉంచుకుని ఆన్‌లైన్‌లో చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పోడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖపరమైన నివేదికలను గౌరవ సభ్యుల సమక్షంలో వివరించగా ఐటిడిఎ ఏఈ అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులకు కనీసం సమాచారం ఇవ్వకపోవడంపై జడ్పి చైర్‌పర్సన్ మండిపడ్డారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై అంతట సమస్యలున్నట్లు ప్రజల నుండి తెలుస్తుందని, ముఖ్యంగా జైనూర్, రామునాయక్‌తాండాలో నీటి సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఉషేగాం రైతు వేదిక,పోలాసా గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించకపోవడంపై ఏఈను మందలి ంచారు. మన ఊరు మనబడి పనులు వేగిరం అయ్యేలా చూడాలని సూచిం చారు. జైనూర్, జంగాం ఉర్దూ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం అర్హులైన పోడు రైతులకు పట్టాలిచ్చేందుకు కృషిచేస్తుందన్నారు. విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి వేదికగా మండల సర్వసభ్య సమావేశం నిర్వమిస్తుండగా చాలా శాఖల అధికారులు గైర్హాజరు ఉంటున్నారని, సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు పంపాలని ఆదేశించారు. బాధ్యత రహితం వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం 19 కళ్యాణలక్ష్మి, 4 షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, తహసీల్దార్ సమీర్ అహ్మద్, ఎంపీడీఓ ప్రభుదయ, అన్నిగ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త :

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై మంగళవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అక్షరాస్యతలో ముందుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ ఫ్రాడ్స్, బ్యాంకు అకౌంట్ మెయింటెనెన్స్, లోన్లు, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే సాధారణ ఇన్సూరెన్స్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ హరీష్, మహిళా సంఘం అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

వేములవాడరూరల్, ప్రభాతవార్త : వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వెల్మ బాల్‌రెడ్డిని ఎదురుగట్ల గ్రామ సర్పంచ్ సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం బాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 14 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఖరీదైన



వైద్యం పొందుటకు గాను ముఖ్యమంత్రి సహాయనిధి స్థానిక ఎమ్మెల్యే రవి శంకర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించగా 14 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ స్వగృహంలో 14 మంది లబ్ధిదారులకు రూ. 3 లక్షల 9500 విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ఓబులాపూర్ నాయకులు పొన్నం మల్లేశం గౌడ్, నూకపల్లి నాయకులు మారంపల్లి నారాయణ పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళను బంధువులకు అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాత వార్త:

ఒడిశాలోని జగదల్పూర్ సిటీకి చెందిన సునీత అనే మహిళ తమ



బంధువుల అడ్రస్ తెలియక మంగళవారం కొండగట్టు వద్ద ఏమి చేయాలో తోచక రోదిస్తుండగా ఇదే ప్రాంతంలో బ్లూకోర్ట్ విధులు నిర్వహిస్తున్న మల్యాలకు చెందిన పోలీసులు పాష, ప్రసాద్‌లు గమనించి ఆమెను మల్యాల పోలీస్ స్టేషన్‌కి తరలించి మల్యాల ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి సమాచారాన్ని సేకరించారు. కరీంనగర్‌లో బస్సు ఎక్కి బోయినపల్లి మండలం విలాసాగర్ వద్ద దిగాల్సిన ఆమె తప్పిపోయి కొండగట్టు వద్ద దిగిందని, ఆమె బంధువులు గ్రానైట్ క్వారీలలో ఉంటున్నందున పూర్తి వివరాలు తెలుసుకుని వారి బంధువులను స్టేషన్‌కు పిలిపించి సునీతను వారికి అప్పగించినట్లు ఏఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారాల ఆన్‌లైన్ నమోదుపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న అనుబంధ పోషకాహారంతో పాటుగా కేంద్రం పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలపై నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్‌పై టీచర్లు అవగాహన కలిగి ఉండాలని మల్యాల సిడిపివో నర్సింగరాణి, సూపర్‌వైజర్లు రాజశ్రీ, పవిత్రలు అన్నారు. మల్యాల రైతు వేదికలో మండలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లతో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ... సెంటర్ పరిధిలో లబ్ధిదారుల వివరాల నమోదు, అనుబంధ పోషకాహారం, చిన్నారుల ఎదుగుదల, ఎత్తు, బరువు కొలతల వివరాలను నమోదపై నూతనంగా ప్రవేశపెట్టిన యాప్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు మధు, లక్ష్మణ్‌తో పాటు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి నిధులకై ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం సొంత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మల్యాల మండలం మున్నూరు



కాపు సంఘం నాయకులు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ని కోరారు. ఈనెలకు మండల సంఘం అధ్యక్షులు నెల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహం బూరుగుపల్లికి వెళ్ళి భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సంఘం పక్షాన బొకే అందించి శస్త్ర చికిత్స చేసుకున్న ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు నెల్ల రాజేష్ రెడ్డితో పాటు జనగాం శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షులు పోతాని రవి, రౌతు రవి, ప్రధాన కార్యదర్శి పందిరి శేఖర్, వెలిగొండ గంగాధర్, జనగాం శేఖర్‌తో పాటు వివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రాంపూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు లాభసాటిగా ఉండే ఆయిల్ ఫామ్ సాగుకు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఏఈఓ కారుణ్య కుమార్, ఉద్యానవనశాఖ విస్తీర్ణ అధికారి అనిల్ కుమార్, నాయకులు భూపతి రెడ్డి, రవీందర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### -- కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలి

### -- స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో బిఎస్‌పి అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలకు జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని స్వేరేస్ ఇంటర్నేషనల్ జిల్లా అధికారి ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. చెట్టుకొకరు, పుట్టకొకరు ఉన్న వారిని ఒకదగ్గరికి చేర్చి స్వేరో అనే సంస్థను స్థాపించి గుడిసెల బిడ్డలను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఆయన కొనియాడారు. బాబా సాహెబ్ వారసుడు ప్రజల యొక్క ఉన్నతి కోసం తన ఉన్నతమైన ఉద్యోగంను వదిలి ప్రజా క్షేత్రంలోకి వచ్చిన డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం జరుపుకోవడం మన అందరి అదృష్టం అని కావున అందరూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో నవంబర్ 23న ఉదయం 11 గంటలకు రావాలని కోరారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాల వెల్లువ

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పున: నిర్మాణానికి సిరిసిల్ల వాస్తవ్యులు రాపెల్లి లాస్య - శేషగిరి రూ. 10116 రూపాయలు, నీలం శైలజ - వెంకటేశ్వర్ రావు (కెవికె జమ్మికుంట) 5116 రూపాయల విరాళలు అందజేశారు. దాతలు ఆలయానికి విరాళాలు



అందజేయడం చాలా సంతోషం అని ఇరు కుటుంబాల వారికి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ కోరారు.

## స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను, కూడళ్లను పరిశుభ్రంగా ఉంచుదాం

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:

స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను, పట్టణ కూడళ్ళను పరిశుభ్రంగా ఉంచుకుందామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు



అన్నారు. స్వచ్ఛతను కాపాడేందుకు జమ్మికుంటలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. " రెస్పెక్ట్ టు ఫ్రీడమ్ ఫైటర్స్ " అనే నినాదంలో పారిశుద్ధ్యాన్ని చక్కదిద్దడం మొదలుపెట్టారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఉన్న కూడళ్ళను పరిశుభ్రంగా ఉంచేందుకు మంగళవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రోడ్లను చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఊడ్చారు. స్వచ్ఛతపై పౌరుల బాధ్యతను తెలిపే నినాదాలు చేస్తూ అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, సిఎల్ఆర్పీలు, ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, అధ్యాపకులు వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోజురోజుకు తగ్గుతున్న పత్తి ధరలు

### -- గరిష్ట పత్తి ధర రూ. 8450

### -- వారంలో 700 తగ్గిన పత్తి ధర

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఈ సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండి రైతులకు ఆనందం కలిగించాయి. పత్తి ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు ఆశించగా ఆశలను తలకిందులు చేస్తూ పత్తి ధరలు రోజు రోజుకు తగ్గుతున్నాయి. వారం రోజుల ముందు జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 9150 పలుకగా మంగళవారం మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 8450 కు పడిపోయింది. అనగా ఒక్క వారంలోనే రూ. 700 ధర తగ్గింది. ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం మార్కెట్ యార్డుకు 61 వాహనాలలో రైతులు 517 క్వింటాళ్ళ విడి పత్తిని, 18 మంది రైతులు 34 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర 8450, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. 23న బుధవారం అమావాస్య సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. 24న గురువారం రోజు మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని మార్కెట్ అధికారులు తెలిపారు.



# టీఆర్ఎస్ పార్టీలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల చేరికలు

జైనథ్, ప్రభాతవార్త:

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు విషయంలో అడ్డంగా దొరికిపోయిన వారిని కాపాడే ప్రయత్నంలో బీజేపీ కేంద్ర నాయకులు బ్రోకర్లను నియమించి వారిని తప్పించే ప్రయత్నం ఎందుకు చేస్తుందని ఎమ్మెల్యే జోగురామన్న ప్రశ్నించారు. మంగళవారం జైనథ్ మండలంలోని మాండగాడ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులతో పాటు అల్లూరి నవీన్‌రెడ్డితోపాటు మరో 100 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు యువకులు గ్రామస్తులు ఎమ్మెల్యే జోగురామన్న చేతుల మీదుగా టీఆర్ఎస్ పార్టీ కండువా వేసుకొని పార్టీలో చేరారు. టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వాలు పడగొట్టడంలో ఉన్న ఉత్సాహం ప్రజలకు సంక్షేమ పథకాలు అంది ంచడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పోటీ పడాల న్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రోకండ్ల రమేశ్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ మొట్టు ప్రహ్లాద్, సర్పంచ్ సైపాల్ హిందూ మహేందర్, ప్రభాకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణంలో పట్టణ ప్రగతి ద్వారా చేపడుతున్నపలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా పర్యటిస్తూ పనులను పరిశీలించారు. మొదట మిషన్ భగీరథపై ప్రత్యేక దృష్టి సాధించి టీచర్స్ కాలనీలోని పైప్ లైన్ లీకేజీలతో పాటు భగీరథ పనులను పరిశీలించారు. తాగునీటి సౌలభ్యంపై ఇంజనీరింగ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి నీరు అందించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జనాభా ప్రాతినిధ్యం గల బంగారిగూడలో బస్తీ దవఖాన ఏర్పాటు పనులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డు సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన చెత్తశుద్ధి కర్మాగారంతో పాటు కుక్కల సంతాన ఉత్పత్తి సెంటర్లను పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా పట్టణ ప్రగతి ద్వారా ప్రజానీకానికి మరింత సేవలు అందించేలా పచ్చదనం పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రామ్‌కుమార్, నాయకులు గుండావర్ సంతోష్, సునీల్ పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మకుండా సైన్స్‌ను నమ్మాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మూఢనమ్మకాలను నమ్మకుండా సైన్స్‌ను నమ్మాలని జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామమైన సఖినాపూర్ గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ వారి సహకారంత పశువులకు మెడికల్ క్యాంపు, రోగ నిరోధక శక్తి టీకాలను ప్రారంభించారు. కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం తలమడుగు ప్రాథమిక పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్లను విడుదల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి పరీక్షను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సకినాపూర్ సర్పంచ్ మారుతి, తలమడుగు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రాం, ఎంపీటీసీ చంటి సుష్మిత రమేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్ యాదవ్, వెంకటరమణ, గ్రామస్తులు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన మాదిగలకు దళితబంధు అందించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మాదిగల పట్ల వివక్ష ప్రదర్శిస్తూ అవమానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ప్రతి ఒక్కరిని బాధ్యతగా చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌జిల్లా కేంద్రం అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాట్లాడారు. ఆదిలాబాద్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యం, వివక్ష వలన అత్యంత జనాభా కలిగిన మాదిగ ఉపకులాలు వెనుకబడిపోయారని, గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఒక దపా, మంత్రిగా కొనసాగిన జోగురామన్న మాదిగల యొక్క సమస్యలు ఏనాడు పట్టించుకోకుండా ఒక కుట్రపూరిత వైఖరితో అహంకార ధోరణితో వ్యవహరించడం బాధాకరమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మాదిగలకు దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు అర్హులైన



వారందరికి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో మాదిగ సంక్షేమ సంఘ భవనం ఇచ్చినట్టే ఇచ్చి లాక్కోవడానికి కొంత మంది చూస్తున్నారు. దీనికి అండగా ఎమ్మెల్యేనే ఉండి సంక్షేమ సంఘ భవనానికి ఆ స్థలాన్ని భవనాన్ని కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, కో కన్వీనర్ బరుకుంట సుభాష్ మాదిగ, చిట్టి రవి మాదిగ, జనరావు సాయికుమార్ మాదిగ, సాయి మాదిగ, తార రవింద్ మాదిగ, మహేష్ మాదిగ, మోతే అఖిల మాదిగ పాల్గొన్నారు.

## తపాలాశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్,ప్రభాతవార్త :

తపాలాశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ సూపరింటెండెంట్ కెబిఆర్ ప్రసాద్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుష్మిత బెనర్జీ అన్నారు. తపాలా శాఖ ద్వారా అందిస్తున్న గ్రామీణ తపాలా జీవిత భీమా పథకం ద్వారా ప్రజలకు అవగాహన పరుస్తూ పథకంలో భాగంగా వివిధ పథకాల్లో ప్రతిభ సాధించిన వారితో పాటు గ్రామీణ తపాలా జీవిత భీమా పథకం ద్వారా అవగాహన పరుస్తూ ప్రథమ స్థానంలో నిలిచిన ముథోల్ పోస్టాఫీస్‌లో పనిచేస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ పంకజ్ సూత్రావేకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా ఆరోగ్య, జీవిత,ప్రమాద భీమా, పథకాలతో పాటు సుకన్య సంవృద్ధి యోజన పీపీఎంజె,సురక్ష వాద రూ. 399 పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆదిలాబాద్ వార్త

## మినీ స్టేడియం మంజూరుకు నిధులు విడుదల

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో మినీ స్టేడియం మంజూరుకు నిధులు విడుదల చేయడంపై ఎంపీపీ గోవర్ధన్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడారంగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో తాజాగా ఆదిలాబాద్ నియోజక వర్గంలోని జైనథ్ మండల కేంద్రానికి మినీ స్టేడియాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. 3కోట్ల 68లక్షల రూపాయల వ్యయంతో జైనథ్ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించేందుకు జీవో విడుదల అయింది. ఈనేపథ్యంలో మినీ స్టేడియం మంజూరుకు కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు జోగురామన్నకు, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎంపీపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఊశన్న, మేడిగూడ ఉప సర్పంచ్ పోచ్చన్న, టీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, సురేందర్‌రెడ్డి, పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని లేకర్‌వాడ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తల్లెల చంద్రకళ మరణించింది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు చంద్రయ్య, మెట్టు ప్రహ్లాద్, చంద విఠల్, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కల్పించుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం మంగళవారం తలమడుగు మండలంలోని కచ్లాపూర్ గ్రామంలో సంబంధించిన పోలింగ్ బూత్ ఓటర్ల లిస్టు ఇవ్వడం జరిగంది. ఈ ఓటరు జాబితాలను ప్రతి పోలింగ్ ప్రెసిడెంట్‌కి ఇచ్చి ఓటరు జాబితాలోని పేర్లు పరిశీలించి, ప్రస్తుతం జరుగుతున్న మార్పులు, చేర్పులు తొలగింపులు చేయుటకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, బోథ్ అసెంబ్లీ నియోజక వర్గం కన్వీనర్ సూర్యకాంత్ గిట్టే, తలమడుగు మండల అధ్యక్షులు బొనగిరి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న, ఎస్‌సీ మోర్చా రవీందర్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోదన్-భైంసా రహదారి
## పనులు ప్రారంభం

బాసర,ప్రభాతవార్త :



బోధన్-భైంసా వయా బాసర 161వ జాతీయ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. బాసర రైల్వే స్టేషన్ చౌరస్తాలో మట్టి నమూనాలను సేకరించారు. ఈ చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇందుకోసం నేల స్వభావం వంటి పరీక్షలను నిర్వస్తున్నారు. బోధన్ నుండి భైంసా వరకు 56 కిలో మీటర్ల నిర్మాణం జరిగింది. 10 మీటర్ల వెడల్పుతో రెండు వరుసల రహదారిగా మారనుంది.

## ఈనెల 24న ప్రధానమంత్రి ఉపాధిహామీ
## పథకంపై అవగాహన సదస్సు

### జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ డి. రఘు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని పాత చెక్‌పోస్టులో గల బంధన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమలు, సేవారంగంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధిహామీ పథకంలో సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## ఈస్‌గాం శివమల్లన్న స్వామి
## ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగింది. మంగళవారం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పుణ్య దంపతులు చెలిమల ప్రశాంతి ప్రశాంత్, గౌటరం కళ్యాణి నరేందర్, తూడూరి గీతిక ఈశ్వర్, కర్నే సమత శ్రీనివాస్, చంద్రమోహన్ చే శివపార్వతుల కళ్యాణం చేశారు. ఈ సందర్భంగా శివమల్లన్న స్వామికి ప్రత్యేక పూజలతో అలంకరించారు. అనంతరం కళ్యాణోత్సవానికి వచ్చిన వారికి భోజన సౌకర్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

## పోడు దరఖాస్తుల పరిశీలన

లక్ష్మణచందా,ప్రభాతవార్త :

మండలంలోని బోరిగాం వడ్లేపల్లి గ్రామాలలో మంగళవారం పోడు భూములపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కలిగిన రైతుల నుండి దరఖాస్తులను గ్రామ సర్పంచ్ స్వీకరించారు. 47 మంది రైతుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపీడీఓ, ఎంపీఓ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అఖండ హరినామ సప్తహం

భైంసారూరల్,ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా భైంసా మండలం చుచుంద్ గ్రామ సిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో అఖండ హరినామ సప్తాహం వేడుకలు మంగళశారంతో ముగిశాయి. ఏడు రోజుల జాటు అత్యంత వైభవోపేతంగా కొనసాగాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా సప్తవా వేడుకలు ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భైంసా చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశరథ్ మహరాజ్ ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు నిర్వహించారు. గ్రామ కమిటి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం షీటీంపై షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్‌లు సునిత, రమా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## మిషన్ భగీరథ పనులను పరిశీలించి
## ఇంటింటికి భగీరథ జలం అందించాలి

### ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్

లక్ష్మణచందా,ప్రభాతవార్త :



మండలంలోని ప్రతి ఇంటింటికి భగీరథ జలం అందించేలా మిషన్ భగీరథ పథకం నిర్వహణను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలోని లక్ష్మణచందా, కనకాపూర్, పార్‌పెల్లిలో మిషన్ భగీరథ పనులను ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ పరిశీలించారు. గ్రామంలో కొన్ని వాడలలను తిరిగి పైప్‌లైన్ లీకేజీలో ట్యాబ్ కనెక్షన్‌లు పరిశీలించి, ఇంట్ర పైప్ లీకేజీ వాయిస్ రిపేర్లను పరిశీలించి మరమ్మత్తు పనులను వెంటనే చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలంలోని ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా తెరాస కార్యదర్శి అడ్వాల రమేష్, సర్పంచ్ ముత్యంరెడ్డి, ఎంపీడీఓ శేఖర్, మిషన్ భగీరథ ఏఈఈ, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు రాయితీ రుణాలు

దహెగాం,ప్రభాతవార్త :



మహిళా రైతులకు నాబార్డ్ సంస్థ ద్వారా మహిళా అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో రాయితీ రుణాలు అందజేస్తున్నట్లు మహిళా రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఏఈఓ శోభన్ తెలిపారు. దహెగాం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఈఓ మాట్లాడుతూ మహిళా రైతులు సంఘంగా ఏర్పాటు చేసుకుని రెండు కోట్ల వరకు రుణం పొందవచ్చని తెలిపారు. ఈ రుణాలతో పంట ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. జిన్నింగ్‌మిల్, రైస్‌మిల్, తదితర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. మహిళా రైతులకు ఎలాంటి షూరిటి లేకుండా రుణాలు పొందవచ్చని తెలిపారు. మహిళా అభివృద్ధి సంస్థ పీఓ అనిల్, సీఆర్‌పీలు రమా, ప్రభ, ఉప సర్పంచ్ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి
## సంఘటిత పోరాటం

### టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే ఏకైక పరిష్కారమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. సోమవారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి వసతి గృహంలో జర్నలిస్టు సంఘానికి రెండోసారి ఎన్నికైన జిల్లా నాయకులకు సన్మానించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దీర్ఘకాలిక పోరాటాలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని గ్రామీణ విలేకరులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేఉకు త్వరలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన తమ సంఘం అండగా ఉంటు సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యాక్షుడు అబ్దుల్ జమిల్ మాట్లాడతూ జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్ష్యంలో తమ సంఘం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎనినకైన అబ్దుల్ రహమాన్ తో పాటు జిల్లా ఉపాద్యాక్షుడు అబ్దుల్ జమిల్, జిల్లా క్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు రిజ్వాన్‌ఖాన్‌లను జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు షఫీ ఉల్లా బేగ్, జాడే రాందాస్, మిలిన్ కుమార్, జర్నలిస్టులు ఆర్ కృష్ణ, తులసిదాస్, శ్రీకాంత్, ధనుంజయ్, ప్రసాద్‌గౌడ్, శ్రీధర్, ఎర్ర రాజశేఖర్, రవీందర్, అబ్దుల్ కబీర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైసంపేట్, రాంపూర్ గ్రామ ప్రజలకు అన్నివసతులు త్వరితగతిన ప్రారంభించాలి

### - జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కడెం మండలం రాంపూర్, మైసంపేట గ్రామాల ప్రజలకు మద్దిపడగలో పునరావాసం కల్పించిన సందర్భంగా నూతన గ్రామాలలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు నిధులు మంజూర య్యాయని జిల్లా పాలనా ధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. మంగళవారం జిల్లా పాలనాధికారి ఛాంబర్‌లో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి సంబంధిత అధికారులతో పునరావాసం కల్పించిన గ్రామంలో మౌళిక వసతులు కల్పించడంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పునరావాసం కల్పించిన గ్రామంలో మౌళిక వసతులు కల్పించేందుకు నిధులు మంజూరయ్యాయని, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, విద్యుత్, తదితర పనులు తక్షణమే ప్రారంభించాలని, ఆయా గ్రామాల పునరావాసులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం సత్వరమే చర్యలు చేపట్టి గ్రామ ప్రజలకు అన్ని మౌళిక వసతులు కల్పించే దిశగా పనులు త్వరితగతిన ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు డిటిడబ్లువో శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్‌శాఖ అధికారి చౌహాన్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, డిఆర్‌డివో విజయలక్ష్మి, డిపివో శ్రీలత, పంచాయతీరాజ్, ఎంఆర్‌వో గజానన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధిహామీ గ్రామసభ

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ రూరల్ మండలంలోని తల్వేద గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల ప్రణాళిక ఆమోదానికి సంబంధించిన గ్రామసభను మంగళవారం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టబోయే పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోకల అనిల్ మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధిహామీ పథకంలో పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపివో తుల రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ గౌరవ్వ, గ్రామ కార్యదర్శి పుష్పలత, ఫీల్డ్ అసిస్టెంట్ సాయేంధర్, తదితరులు పాల్గొనామ్మరు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

*దహెగాం,ప్రభాతవార్త :*



మండలంలోని పెసరికుంట గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దహెగాం శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాజాత బృందం ద్వారా మ్యాజిక్ షో, పాటల ద్వారా ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీలు, వ్యవసాయ, మహిళా సంఘాల రుణాలు, ఇతర రుణాల సదుపాయాల గురించి, ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకం, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నవీన్‌కుమార్, సీఎఫ్ఎల్ సంస్థ నిర్వాహకులు రాజబాబు, శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*




ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంను నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హాజరుకానున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్ మాదిగ తెలియజేశారు. ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణే మదిగల విముక్తి ఉద్యమం అని అన్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మునుగూరి ప్రణీత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి బిక్కి మురళీకృష్ణ మాదిగ, నియోజకవర్గ నాయకులు నీరటి ప్రవీణ్, మండల నాయకులు బైర మధు, చెట్‌పల్లి శివ, ప్రమోద్, మనోజ్, శివ, అరవింద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా పురోగతి సాధించాలి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

మహిళలు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని జడ్పి కార్యాలయంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సంఘానికి మంజూరైన సబ్సీడీ ట్రాక్టర్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం తీసుకువస్తున్న ప్రతీ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు నరహరి వర్మ, రాధకిషన్ శర్మ దావరా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 31 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకోవడం జరిగింది. మధాన్యహ్నం 1 గంటకు ఆలయ పూజల అనుసారం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో కార్తీకమాసం చివరి సోమవారం మల్లన్న స్వామికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిలువేరు సత్తన్న, ఈఓ వేణుగోపాల్ గుప్తా ,ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు,ప్రధాన కార్యదర్శి, యువజన కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కార్తీక మాస ప్రత్యేక పూజలు**

కార్తీక మాసం పుస్కరించుకుని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు సంతోష శర్మ ఆధ్వర్యంలో మహిళా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నపూజ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యురాలు మామిడాల మమత, రాష్ట్ర మహిళా గౌడ అధ్యక్షురాలు నీరజ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అరుణ మనోహర్‌గౌడ్, అరుణ అర్చన, బ్రాహ్మణ సంఘం సభ్యులు ఇందారపు సుధాకర్‌రావు దంపతులు, ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## నందన్ ఎక్స్‌రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

### - ఆదమరిస్తే అంతేసంగతి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) మండలంలోని నందన్ గ్రామానికి వెళ్లే మూలమలుపు వద్ద రోడ్డుపై ప్రమాద కరమైన గుంత ఏర్పడింది. అటగా వాకింగ్‌కు వెళ్తున్న యువకులు గమనించి ఒక సూచిక ఏర్పాటు చేశారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేనియెడల వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు.

## స్పర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణి

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాలలో సోమవారం సిర్పూర్ పేపర్ మిల్లు (స్పర్శ స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ అనిల్ మిశ్రా మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని మీ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లు స్వచ్ఛందం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, మూర్తి సెక్టరియల్ అధికారి సత్యనారాయణ, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ జాడి సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మినారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు బాబా, పేపర్‌మిల్లు స్టాప్ శశికాంత్ బొడే, తుమ్మ రమేష్, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, భాగ్యలక్ష్మి, ప్రసవంతి, కీర్తన, మధుకర్, సీఆర్‌పి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న ప్రధానమంత్రి ఉపాధికల్పనపై అవగాహన సదస్సు

### జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ డి. రఘు

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని పాత చెక్‌పోస్టులో గల బంధన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి ఉపాధికల్పనపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమలు, సేవారంగంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధిహామీ పథకంలో సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్‌ఎఫ్సి చైర్మన్ జి.రాజేశంగౌడ్

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఎస్‌ఎఫ్సి చైర్మన్ జి.రాజేశంగౌడ్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### - ప్రజా సంఘాల నాయకులు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తన అగ్రకుల దొర అహంకారంతో కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ విజయతో అకారణంగా గొడవకు దిగి అవమాన పర్చటం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. తక్షణమే బేషరత్‌గా తన పదవికి రాజీనామా చేసి చైర్మన్ విజయకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హుజూరాబాద్ నియోజకవర్గంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్, జిల్లా పోలీస్ కమిషనర్ సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరిపి ఎమ్మెల్సీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే కౌశిక్‌రెడ్డి చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాల అధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచంద్రం, ఇమ్మడి సంపత్‌కుమార్, సొల్లు సారయ్య, మ్యాకల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ పరీక్షల దరఖాస్తుకు గడువు పొడగింపు

పాలకుర్తి, ప్రభాతవార్త.

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షల దరఖాస్తుకు గడువును ఈ నెల 30 వరకు పొడగించడం జరిగింది. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## 10వ తరగతి పరీక్ష సెంటర్ కొరకై డిఈవోకు వినతి పత్రం అందజేసిన ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష సెంటర్ పునరుద్ధరించుకుని ఓదెల ఎంపిపి రేణుకా దేవి ఆధ్వర్యంలో డిఈవో మాధవికి వినతి పత్రం అందజేశారు. గత 25 సంవత్సరాల నుండి పరీక్ష ఉండడంతో విద్యార్థులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు సౌకర్యంగా ఉండేదని, పరీక్ష కేంద్రం తీసివేత నిర్ణయాన్ని విరమించు కోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆత్మనగర్‌లో టిబి నిర్ధారణ పరీక్షలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో మంగళవారం టిబి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 15మంది నుండి తెమడ సేకరించారు. టిబి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, కార్యదర్శి నిజాముద్దిన్, వైద్య సిబ్బంది, ఆంజనేయులు, సందీప్, ప్రభావతి, అచ్యుతరావు, సతీస్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రం ఆవిష్కరణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి ప్రశ్న పత్రాన్ని మెట్‌పల్లిలో మంగళవారం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షను నిర్వహించారు. పరీక్షకు పలువురు విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు ఆగమయ్య, నరసింహచారి, చంద్రశేఖర్, చిన్నయ్య, రవీంధర్, యుగంధర్, శశిదర్, రవి, తిరుపతిచారి, రఘుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులపై గ్రామ సభలో తీర్మానం చేసిన సర్పంచ్ సరిత రవి కుమార్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో ఎంజీఎన్ ఆర్ఇ జీఎస్ పథకం ద్వారా చేపట్టబోయే పనుల గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ పిట్టల సరితా రవి కుమార్ అధ్యక్షతన వహించారు. ఇందులో వివిధ పనులను గుర్తించి వాటిని ప్రజల సమక్షంలో తీర్మానం చేసి ఎస్టిమేంట్ సాంక్షన్ కొరకు పంపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్, గ్రామ కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్, ఏపివో కొమురయ్య, ఈసీ శ్వేత, టిక్యూఏ లీల, వార్డు మెంబర్లు, యాదగిరి, స్వామి, వేల్పుల వనిత యాదగిరి, రంజీత్, కుమార్, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

### - టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి

హుజూరాబాద్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే విద్యార్థులకు దుప్పట్లు స్వేటర్లు, వేడి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క వసతి గృహాలలో మెను పాటించడం లేదని అన్నారు. పరిశుభ్రతను పాటించడం లేదని అన్నారు. ఇప్పటికైన వసతి గృహాలలో కనీస మౌళిక వసతులు కల్పించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందించాలి

### - వక్ఫ్ బోర్డు భూముల ఆక్రమణ జరగకుండా చర్యలు చేపట్టాలి
### - జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహేవాది

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీల అభివృద్ధి కోసం అమలు చేసే ప్రతి పథకం మైనార్టీలకు అందేలా చూడాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహేజాది అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి 15 సూత్రాలు కార్యక్రమం, మైనార్టీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహేజాది మాట్లాడుతూ... మైనార్టీ పాఠశాలలు, మదర్సాలలో చదివే పిల్లలందరికి ప్రభుత్వం జారీ చేసిన మెను ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మైనార్టీ బాలికల పాఠశాలల్లో ఖచ్చితంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నెల బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పోషకాలతో కూడిన ఆహారంతో పాటు ప్రతి రోజు వ్యాయామాన్ని చేయించాలని సూచించారు. మసీదులు, దర్గా, ఇతర వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణలకు గురికాకుండా బౌండరీలను ఏర్పాటు చేయాలన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ 15 సూత్రాలు అమలు తీరుపై సమావేశాలు నిర్వహించా లన్నారు. ముస్లీం ప్రాధాన్యత ఎక్కువ ఉన్న ప్రాంతాల్లోని కార్యాలయాలపై సైన్ బోర్డులు ఉర్దూలో కూడా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సత్య నారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, ఎసిపి తుల శ్రీనివాస్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిఆర్‌డివో శ్రీలతరెడ్డి, ఎల్డియం అంజనేయులు, పిడి మెప్మా రవీందర్, జిల్లా వైద్యాధికారి జువెరియా, స్త్రీ, శిశు, వయోవృద్ధుల, వికలాంగుల సంక్షేమాధికారి సబితా కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువత దేశ సేవలో ముందుండాలి

జగిత్యాల,ప్రభాతవార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అగ్నివీర్ వాయు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అగ్నివీర్ వాయుసేనలో విద్యార్థులను యువ విద్యార్థులను రిక్రూట్ చేసుకోవాలంటే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్ సైన్యంలో చేరడానికి అవగాహన కార్యక్రమాన్ని ఇంచార్జి ప్రిన్సిపల్ జి.చంద్రయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక మంది యువతదేశ సేవలో ముందుండాలని అగ్నివీర్ వాయుసేనలో చేరి దేశభక్తిని, శౌర్యాన్ని చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నివీర్ ప్రేస్‌మెంట్ ఆఫీసర్ డా.పడాల తిరుపతి, వైస్ ప్రిన్సిపల్ డా.ముసురుర్ సుల్తానా, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా.ఏ శంకరయ్య, డా.కే కిరణ్‌మై, రాపర్తి శ్రీనివాస్, రహీం, సంఘీభు సత్యం, జి.మానస, రజిని, అనంతరావు, లక్ష్మణ్, బత్తుల నర్సయ్య, ఎదునూరి నవీన్, జోష్ణ, జమున, మాధవి, సునీత, రమేష్, భాగ్యలక్ష్మి, సంగీత, అశ్విత, సురేష్, వీణ, తదితర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు నిశాంత్ కార్తీకేయ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని సంకల్ప ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బిజెపి సీనియర్ నాయకుడు పూదరి నిశాంత్ కార్తీకేయ ఆధ్వర్యంలో ఉద్యోగమేళాను మంగళవారం నిర్వహించారు. ఇట్టి మేళాలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని పలు కంపెనీల ఇంటర్వ్యూలలో పాల్గొని ఆయా కంపెనీ అధికార బృందం ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత కల్గిన విద్యార్థులను సెలక్ట్ చేశారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకుడు నిశాంత్ కార్తీకేయ మాట్లాడుతూ ఐసిఐసిఐ, హెడ్ఎఫ్‌సి , డెక్సోనా, పబ్‌మెట్ లైట్ బ్యాంక్‌లు, టాటా ఆమెజాన్, బజాజ్, బిపిఒ లావా వంటి కంపెనీలలో విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్వ్యూలు ఆయా ఆధికారులు నిర్వహించారాని ఇటువంటి ఉద్యోగ మేళాతో ఎంతో మంది పేద విద్యార్థులకు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలో తాను ముందుండి నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, తోపారపు నాగయ్య, ఆర్మూర్ రంజిత్, గాజంగి జయకృష్ణ, వంగరి జితేంద్రనాథ్, మిట్టపల్లి సాయి, గుంటుక గంగాధర్, విష్ణువర్ధన్, వినోద్, శివరాత్రి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర బృందాల అసెస్‌మెంట్‌కు సర్వ సన్నద్ధం కావాలి





**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పెండిగ్ సివిల్,ఫీల్డ్ వర్క్‌లు వెంటనే పూర్తి చేయాలి**
**- ఎన్‌క్వాస్ గుర్తింపు వచ్చేలా అవసరమైనా అన్ని ఏర్పాటు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాస్(నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్)గుర్తింపు వచ్చేలా ప్రతి



కృషి చేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్య అధికారులకు సూచించారు.మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, ఎన్‌క్వాస్ గుర్తింపు కోసం చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ వర్క్, సివిల్ వర్క్, రికార్డ్ వర్క్ పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. నవంబర్ 24న కోనరావుపేట, డిసెంబర్ 1న సిరిసిల్లలోని సుందరయ్య నగర్, బోయినపల్లి మండలం కొదురుపాకలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర అసెస్మెంట్ టీమ్ అసెస్ చేయనుందనీ అన్నారు. డిసెంబర్ రెండు, మూడో వారంలో కేంద్రం అసెస్మెంట్ టీమ్‌లు రానున్నాయని అన్నారు.ఎన్‌క్వాప్ వచ్చేలా ప్రతి ఒక్కరూ పని చేయాలనీ,అప్పుడే కేంద్రానికి ప్రతి యేటా రూ.3 లక్షల చొప్పున మూడేళ్లకు రూ. 9 లక్షలు వస్తాయన్నారు. తర్వాత రెన్యూవల్‌కు ఆవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా సుందరయ్య నగర్, కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు, ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మీనాక్షి, వైద్యాధికారి మోహనకృష్ణ, ఎంపీటీసీ చారీ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 24న దివ్యాంగులకు 3.5కోట్ల విలువ గల ఉపకరణాలను అందజేయనున్న కేంద్రం మంత్రి

**- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామి, ఎంపీ బండి సంజయ్ కుమార్**







| పథకం | లబ్ధిదారుల సంఖ్య | విడుదలైన నిధులు |
|---|---|---|
| ADIP (అసిస్టెన్స్ టు డిజేబుల్డ్ పర్సన్స్) | 1159 | రూ.1,87,81,251 |
| RVY (రాష్ట్రీయ వయోశ్రీ యోజన) | 873 | రూ.45,66,517 |
| మోటార్‌తో నడిచే ట్రైసైకిళ్లు | 274 | రూ.1,15,08,000 |
| | మొత్తం | రూ.3,48,55,768 |

**వేముల వాడ, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిధులతో దివ్యాంగుల కోసం మూడు కోట్ల 15 లక్షల విలువ గల పరికరాలను ఈ నెల 24న అందించనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. వేముల వాడ పట్టణంలోని ఎస్ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 24న నిర్వహించనున్న ఉప కరణాల ప్రదానం కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఎ. నారాయణ స్వామి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. దివ్యాంగులకు పంపిణీ చేసే ఉపకరణాల మొత్తం విలువ 3 కోట్ల 48 లక్షల 55 వేల 768 రూపాయలు కాగా ఇందులో కేంద్రం వాటా 3 కోట్ల 1 లక్ష 97 వేల 768 రూపాయలు, రాష్ట్రం వాటా 46 లక్షల 58 వేలు ఉన్నట్లు తెలిపారు.

# ఎవెన్యూ ప్లాంటేషన్ సంరక్షణ సక్రమంగా నిర్వహించాలి

**- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్**

**మల్యాల, ప్రభాత వార్త:** రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఎవెన్యూ ప్లాంటేషన్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్, జగిత్యాల ప్రధాన మార్గంలోని నూకపల్లి, రామన్నపేట పంచాయతీ పరిధిలో గల ఎవెన్యూ ప్లాంటేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎదుగుదల లేని మొక్కలను చనిపోయిన వాటి స్థానంలో వెంటనే మొక్కలను నాటాలని, అంతేకాకుండా నాటిన మొక్కలను సంరక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. తొలగించిన వాటి స్థానంలో కొత్త మొక్కలను ఒక్కరోజులోనే నాటాలని వాటిని తిరిగి తానే స్వయంగా పరిశీలిస్తామని ఈ సందర్భంగా అన్నారు. రాజారం, ఇండ్ల ముందు కూడా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను సక్రమ రీతిలో పెరిగేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సుమారు 600 మీటర్లు స్వయానా నడిచి పలు మొక్కలను పరిశీలించారు. అనంతరం మానాల,



సర్వపూర్‌లోని పల్లె ప్రకృతి వనం నర్సరీ, పల్లె క్రీడా ప్రాంగణం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నరేష్, డీఎల్‌పిఓ కనకదుర్గ, ఎంపిఓ వాసవి, ఏపిఓ శ్రీనివాస్, ఈసీ మనోజ్, సర్పంచులు గడ్డం జలజ మల్లారెడ్డి, లక్ష్మి బుచ్చన్న, నాయకులు గంగాధర్, రియాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయి

**- రాష్ట్రం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని మారేడుపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 4 కోట్ల డిఎంఎఫ్‌టి ఫండ్ ద్వారా నిర్మిస్తున్న రెండు హైలెవల్ బ్రిడ్జీలకు ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 8 సంవత్సరాల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణను అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల వారికి ఈ ఫలాలు అందుతున్నాయని ఆయన అన్నారు. కల్యాణ లక్ష్మి పథకం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ తలమానికమని అన్నారు. రానున్న రోజుల్లో మారేడుపల్లి, ముంజంపల్లి, ఉండేడ గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధం లక్ష్మినారాయణ, ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, సర్పంచ్‌లు పల్లె అశోక్, సుదగోని లావణ్య శ్రీనివాస్, గోంద్ర చందర్‌తోపాటు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము సంజీవ్ యాదవ్, పందిళ్ల రాజిరెడ్డి, ఇతర నాయకులు లచ్చయ్య, జలేందర్, బుచ్చి లింగయ్య, నారాయణ, రామస్వామి, మహిపాల్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడాలని అన్నారు. హల్దిరాం చిన్న వ్యాపారం నుంచి అందరి మన్ననలు పొంది పెద్ద వ్యాపారంగా అభివృద్ధి చెందిందని, అలాగే మనం పెట్టే పరిశ్రమ దిన దినాభివృద్ధి సాధిస్తూ మంచి పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడి, అందరికీ మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సొసైటీ అధికారి తేజ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద కొత్తగా, ఇప్పటికే స్థాపించిన వాటి అభివృద్ధికి యూనిట్ ఖర్చులో ముందుగా 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని, బ్యాంక్ రుణంలో 35శాతం సబ్సిడీ పోను 55శాతం రుణం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎస్.మధుసూదన చారి, డిఆర్‌డిఓ శ్రీధర్, ఎల్‌డిఎం వెంకటేష్, నోడల్ అధికారి నారాయణ రావు, ఫుడ్ టెక్నాలజీ మెనేజర్ కెవిఐసి తేజ వివిధ బ్యాంకుల అధికారులు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ హైదరాబాద్, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తదితరులున్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ 2022-23 సంవత్సరానికి గాను నూతనంగా ప్రారంభిస్తున్న తరగతుల గురుకుల విద్యాలయాల్లో ఒక్కటైనటువంటి సుల్తానాబాద్ బాలికల పాఠశాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు అదనపు కలె క్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టర్‌లోని ఆయన ఛాంబర్‌లో 2022-23కు సంబంధించిన టెండర్ దారులకు జిల్లాలో నూతనంగా ప్రారంభిస్తున్న సనుల్తానాబాద్ బాలికల పాఠశాల విద్యార్థులకు అవసరమైన ప్రొవిజన్స్, కూరగాయలు పండ్లు, గుడ్లు, మటన్, చికెన్, క్యాటరింగ్, స్టిచ్చింగ్ ఛార్జెస్ మొదలైన వాటికి సంబంధించి డ్రా సిస్టం ద్వారా టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత పాల్గొన్నారు.

